@vaartanews @mvnewstv www.mivaartanews.com
మన వార్త
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సోమవారం14 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ఫలితాలు కనిపించాలి!

'బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే'
బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ
ఢిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన
బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని



రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ




గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య





## ఏపీకి 'అల్పపీడనం' ముప్పు

- అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి
- అత్యధికంగా 79.1, అత్యల్పంగా 32.5 మి.మీ వర్షపాతం నమోదవుతుంది
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది

## పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు






## పిడుగుపాటుతో నలుగురు మృతి..

- సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఉరుముల శబ్దానికి ఇద్దరు, పిడుగుపాటుకు మరో ఇద్దరు మృతి

## కేంద్ర పథకాల నిధులపై ప్రభుత్వం కసరత్తు

- రూ.25,304 కోట్లు మంజూరు
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సజావుగా అమలయ్యేందుకు ఒక్కో రూపాయిని ఎలా సేకరించవచ్చో ప్రభుత్వం కసరత్తు
- కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చే నిధులకు, రాష్ట్ర వాటాను జతచేసి పలు కార్యక్రమాలను అమలు
- కంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు రాబట్టడంతో పాటు అవి సకాలంలో ఖర్చుయ్యేలా సీఎం చంద్రబాబు ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లకు మార్గదర్శనం



**అమరావతి**

ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సజావుగా అమలయ్యేందుకు ఒక్కో రూపాయిని ఎలా సేకరించవచ్చో సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చే నిధులకు, రాష్ట్ర వాటాను జతచేసి పలు కార్యక్రమాలు అమలుచేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహి ళలు, శిశువులు, గర్భిణులకు ప్రయోజనం కల్పించే సంక్షేమ పథకాలతో పాటు పల్లెల్లో ప్రగతి పనులకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ఠంగా నిధులు రాబడుతోంది. 2026-2027 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో 86 కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.25,304 కోట్లు మంజూరు చేయించు కోగలిగింది. ఈ మొత్తం 2024-2025లో - మిగతా3లో



## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన

- ఒక్కరోజే 2.22 లక్షల కేసులు పరిష్కారం
- జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్
- శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి
- రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ

**అమరావతి**

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి - మిగతా3లో

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



# ఫలితాలు కనిపించాలి!




బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లై చైన్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సరఫరా వ్యవస్థలను మరింత నమ్మకంగా, బలంగా మార్చుకోవచ్చని తెలిపారు. కీలక ఖనిజాలు ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయని అన్నారు. ఇంధన భద్రతతో పాటు తక్కువ కాలుష్యంతో కూడిన సాంకేతికతల అభివృద్ధిలో వీటి పాత్ర కీలకమని చెప్పారు. వనరులు ఉన్న దేశాల హక్కులను గౌరవిస్తూ సరఫరా వ్యవస్థలను నమ్మకంగా, వైవిధ్యంగా, స్థిరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!**

టెక్నాలజీ, కీలక ఖనిజాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం బ్రిక్స్ దేశాల ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. ఇదే సమయంలో కొత్త ఆవిష్కరణలకు బ్రిక్స్ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ ద్వారా స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఆలోచనలు, పెద్ద స్థాయిలో అమలు చేయగల పరిష్కారాలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలోనూ టెక్నాలజీని మరింత సమర్థంగా ఉపయోగించుకునేలా బ్రిక్స్ నెట్‌వర్క్ ఆన్ డిజిటల్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు. కృత్రిమ మేధ, భౌగోళిక సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులను రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడమే దీని లక్ష్యమన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో బ్రిక్స్‌పై నమ్మకం పెరుగుతోందని మోదీ చెప్పారు. ఆయా దేశాల గొంతుకను వినడం, వారి అనుభవాలను గౌరవించడం, వారికోసం మాత్రమే కాకుండా వారితో కలిసి పరిష్కారాలను రూపొందించడం వల్లే ఈ నమ్మకం పెరిగిందన్నారు.

**బ్రిక్స్ బలం వైవిధ్యంలోనే!**

వేర్వేరు దేశాలు, వేర్వేరు పరిస్థితులు ఉన్నప్పటికీ సహకారంతో ముందుకు సాగడమే బ్రిక్స్ ప్రత్యేకత అని ప్రధాని అన్నారు. వైవిధ్యమే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సహకారం మానవాళికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, ప్రతినిధులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనలు, ఆలోచనలు బ్రిక్స్ సహకారానికి మరింత బలం చేకూర్చాయని అన్నారు. తదుపరి బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న చైనాకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సదస్సును విజయవంతం చేసిన అన్ని దేశాల బృందాలను అభినందించారు. దిల్లీ డిక్లరేషన్‌తో బ్రిక్స్ మరింత విస్తృతంగా, బలమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని మోదీ స్పష్టం చేశారు.

# రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి




బ్రిక్స్ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్నామని, అందుకే ఆ దేశాలకు ఈ కూటమిపై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ బలానికి మూలమని ఆయన ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. ఈ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలు, అనుభవాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నందునే వాటి నమ్మకాన్ని చూరగొన్నామని తెలిపారు. "నా వ్యక్తిగత అనుభవం నుంచి చెబుతున్నాను, బ్రిక్స్ పట్ల గ్లోబల్ సౌత్ దేశాల విశ్వాసం పెరిగింది. ఎందుకంటే వారి గొంతు ఇక్కడ వినిపిస్తుంది, వారి అనుభవాలను గౌరవిస్తాం. పరిష్కారాలను కేవలం వారి కోసం మాత్రమే కాకుండా, వారితో కలిసి రూపొందిస్తాం. మా భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ అసలైన బలం" అని ప్రధాని మోదీ వివరించారు. ఈ వేదికపై విభిన్న దేశాల మధ్య సహకారం ప్రపంచ పురోగతికి, మానవాళి శ్రేయస్సుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. "భారతీయ నాగరికతలో ప్రకృతికి తల్లి స్థానం ఇచ్చాం. శతాబ్దాలుగా, అభివృద్ధి, పర్యావరణం అనేవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయాలు కాదని, అవి పరస్పర పూరకాలు అనే బలమైన నమ్మకం మాది" అని మోదీ అన్నారు. భవిష్యత్ తరాల పట్ల తమ బాధ్యతను గుర్తిస్తూ మానవాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించడంపై బ్రిక్స్ దృష్టి సారించిందని తెలిపారు. బ్రిక్స్ ఫ్రేమ్‌వర్క్‌లో చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించారు. "స్వచ్ఛ ఇంధన వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమర్థవంతంగా, అందుబాటులోకి తెచ్చేందుకు స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వల కోసం 'బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశాం" అని వెల్లడించారు.

అదేవిధంగా, వ్యవసాయం, వాతావరణ మార్పుల అనుసరణ, పర్యావరణ సుస్థిరత వంటి రంగాల్లో సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రంతో అనుసంధానించడం ఎంతో ముఖ్యమని అన్నారు. "వ్యవసాయ పర్యావరణం, పునరుత్పాదక వ్యవసాయం కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్.. సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో కలుపుతాయి" అని పేర్కొన్నారు.

"మనమంతా విభిన్న వాస్తవికతలతో ముడిపడి ఉండవచ్చు, కానీ సహకారంతో కలిసికట్టుగా ఎదుగుతాం, మానవాళి కోసం వికసిస్తాం. మన భిన్నత్వమే మన గుర్తింపుగా, మన సహకారమే మన స్ఫూర్తిగా నిలవాలి. మన పురోగతి సమస్త మానవాళికి సేవ చేయాలి" అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

**జిన్‌పింగ్ సమక్షంలోనే.. అరుదైన ఖనిజాల అంశం..!**

సాంకేతికతను, సంక్లిష్ట ఖనిజాలను చూపి బెదిరింపులకు పాల్పడటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు సమష్టి వృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని పరోక్షంగా చైనాను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అక్కడే ఉండడం గమనార్హం. కాగా ప్రపంచంలోని అరుదైన ఖనిజాలలో సుమారు 90శాతం చైనానే ప్రాసెస్ చేస్తుంది. ఈ ఖనిజాలు సోలార్ ప్యానెళ్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌ల వరకు అన్నింటిలోనూ ఉపయోగిస్తారు. గతేడాది అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో.. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిబంధనలను చైనా కఠినతరం చేసింది. తర్వాత ఆ ఆంక్షలలో కొన్నింటిని సడలించింది.

# మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాకిస్థాన్ భూభాగంలోకి చొరబడి మరీ సమాధానం చెప్పే ప్రధాని భారత్‌కు ఉంటారని ఎవరూ ఊహించలేదని అమిత్ షా అన్నారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ లేదా 'ఆపరేషన్ సిందూర్', ఇలా ఏది తీసుకున్నా, భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన చేయడానికి కూడా శత్రువులు వెన్నులో భయం పుట్టేలా చేసే రక్షణ విధానాన్ని నరేంద్ర మోదీ రూపొందించారని అన్నారు. రామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్ పునరుద్ధరణ లేదా 'మహాకాల్ లోక్' నిర్మాణం వంటివి, ఏళ్ల తరబడి ఎవరూ మాట్లాడటానికి కూడా సాహసించని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని, 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో అన్ని దేశాల కంటే ముందుంటుందనే బలమైన విశ్వాసాన్ని ప్రజలకు కలిగించారని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. 2014లో భారత్? 'ఫ్రాజైల్ ఫైవ్' (బలహీనమైన ఐదు దేశాలు) జాబితాలో ఉండగా, నేడు అగ్రశ్రేణి కలిగిన ఐదు దేశాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలతో భారత్?కు ఉన్న రత్నాలు, ఆభరణాల వ్యాపార సంబంధాలకు దాదాపు 6,000 సంవత్సరాల నాటి సుదీర్ఘమైన చరిత్ర ఉందని షా పేర్కొన్నారు. ఆదివారం ముంబయిలో జరిగిన 52వ ఇండియా జెమ్ అండ్? జ్యువెలరీ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న షా ఈ మేరకు ప్రసంగించారు. "ల్యాబ్ గ్రోన్ డైమండ్ల(కృత్రిమ వజ్రాలు) వ్యవస్థపై భారతీయులకు పట్టు ఉండాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు మన వద్ద ఉన్నాయి. పరిమాణం పరంగా చూస్తే, ల్యాబ్-గ్రోన్ డైమండ్ల మార్కెట్ ప్రస్తుత వజ్రాల మార్కెట్ కంటే దాదాపు 50 రెట్లు విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి ఇది మన దేశానికి ఒక గొప్ప అవకాశం అని చెప్పవచ్చు. వీటన్నింటికీ మించి దేశాన్ని ముందుకు నడిపించేందుకు సమర్థులైన పారిశ్రామికవేత్తలు మన దేశంలో ఉన్నారు. వజ్రాలను తయారు చేసే యంత్రాల ఉత్పత్తి నుంచి, ఆభరణాల రూపకల్పన, బ్రాండ్‌లను అభివృద్ధి చేయడం, ప్రపంచ వ్యాప్తంగా భారతీయ కంపెనీల షోరూమ్‌లను తెరవడం వరకు ప్రతి ఒక్క అడుగు భారతీయ హస్తాల్లోనే ఉండాలి."




**'డీకాలనైజేషన్ అంటే గతాన్ని తుడిచిపెట్టడం కాదు'**

డీకాలనైజేషన్ అంటే కేవలం గతాన్ని తుడిచిపెట్టడం మాత్రమే కాదని, సత్యాన్ని భారతీయ కోణంలో ప్రామాణికంగా అందించడమేనని అమిత్ షా స్పష్టం చేశారు. దేశ చరిత్ర, సంప్రదాయాలు, భాషలు, పురావస్తు గ్రంథాలను కాపాడుకోవాలని, అలాగే వాటిని ప్రజల చెంతకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారు జ్ఞానాన్ని, అధికారాన్ని ఒకదానితో ఒకటి ముడిపెట్టారని, ఆ ఫ్రేమ్‌వర్క్ నుంచి జ్ఞానాన్ని విముక్తం చేయడమే ఇప్పుడు మన ముందున్న కర్తవ్యమని షా వ్యాఖ్యానించారు. ఒక దేశం ఎంత శక్తిమంతమైనదైనప్పటికీ, అది తన జ్ఞాపకాలు, చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, భాషల, పురాతన గ్రంథాలను కాపాడుకోవడంలో విఫలమైతే ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. ఆదివారం, ముంబయిలోని ఆసియాటిక్ సొసైటీలో 'గణేశ్? జ్ఞానార్థి' ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. "నిజమైన జ్ఞానం ఎన్నడూ ఒక సిద్ధాంతానికి బందీ కాకూడదు. దాన్ని ఏ విధంగానైనా బంధిస్తే, అసలు జ్ఞానానికున్న అర్థాన్నే మార్చినట్లు అవుతుంది. కాబట్టి జ్ఞానం, దాని ప్రకటన స్వేచ్ఛగా, నిరభ్యంతరంగా ఉండాలి. చాలా కాలంగా భారతీయ జ్ఞానాన్ని వలసవాద దృక్పథంతోనే వివరించారు. ఫలితంగా భారతీయుల్లో ఒక రకమైన ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. ఆసియాటిక్ సొసైటీ వంటి సంస్థలు ఈ జ్ఞానాన్ని పరిరక్షించి దేశం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఉపయోగించడానికి సహాయపడతాయి." ఈ సందర్భంగా, బీజేపీ నాయకుడు వినయ్ సహస్రబుద్ధే నేతృత్వంలోని 'ఆసియాటిక్ సొసైటీ' నూతన కమిటీకి షా ఒక సూచన చేశారు. సంస్థ వద్ద ఉన్న విస్తారమైన సమాచార భాండాగారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. అలాగే, భారతీయ కోణంలో చారిత్రక పరిశోధనలు సాగించేందుకు వారిని ఈ సంస్థకు ఆహ్వానించాలని సూచించారు. రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ సొసైటీలోని గ్రంథాలు, పత్రాలను డిజిటలైజ్ చేసి, దేశంలోని ఇతర గ్రంథాలయాలతో ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంచుకోవాలని పిలుపునిచ్చారు. భారతీయ వారసత్వాన్ని పరిరక్షించే సంస్థలు, గ్రంథాలను అనుసంధానించే ఒక ఉమ్మడి వేదికను సృష్టించాలని, దానికి ఆసియాటిక్ సొసైటీ ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన ప్రతిపాదించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లోని ఇళ్లలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, పూర్వీకుల శాస్త్రాలను గుర్తించి, వాటిని జ్ఞాన్ భారతం జాతీయ తాళపత్ర గ్రంథ మిషన్ పరిధిలోకి తీసుకురావాలని షా నొక్కి చెప్పారు. భారత ఆర్థిక, వ్యూహాత్మక పురోగతిని సుసంపన్నం చేసే జ్ఞానం తాళపత్ర గ్రంథాల్లో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మహాభారతం, జైన కల్పసూత్రం, బౌద్ధ గ్రంథాల సచిత్ర ప్రతులతో సహా ఆసియాటిక్ సొసైటీ వద్ద ఉన్న విస్తారమైన సేకరణలు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు, పరిశోధకులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. తాను కేవలం కేంద్ర హోం మంత్రిగా మాత్రమే కాకుండా, వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న భారతీయ జ్ఞాన సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్యమంలో ఒక భాగస్వామిగా ఈ సొసైటీకి వచ్చానని షా పేర్కొన్నారు.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

దిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు జరిగిన వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ పలువురు దేశాధినేతలతో వరుసగా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. కజకిస్థాన్ అధ్యక్షుడు కస్సిమ్- జొమార్ట్ టోకయేవ్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా, ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపో, బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే న్దాయిషిమియేతో మోదీ భేటీ అయ్యారు. ఆ సమావేశాల్లో ఇరు దేశాల మధ్య సంబంధాలు, ఆర్థిక సహకారం, ప్రాంతీయ పరిణామాలు, గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయి.

**టోకయేవ్‌తో కీలక చర్చలు**

బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీ వచ్చిన కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. భారత్-కజకిస్థాన్ మధ్య సంబంధాలకు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. 1992లో కజకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించిన తొలి దేశాల్లో భారత్ కూడా ఒకటి. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంకేతిక సహకారానికి కూడా ఇరు దేశాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత్ అందించిన 'పరం బిలిమ్' సూపర్ కంప్యూటర్‌ను కజకిస్థాన్‌లో అప్‌గ్రేడ్ చేసి 2025 జూన్‌లో తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో టోకయేవ్‌తో మోదీ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

**ఫిలిప్పీన్స్‌తో యాక్ట్ ఈస్ట్ దిశగా!**

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌తోనూ మోదీ సమావేశమయ్యారు. ప్రస్తుతం ఆసియాన్‌కు ఫిలిప్పీన్స్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో మార్కోస్ భారత్‌కు వచ్చారు. ఆసియాన్‌తో భారత వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఫిలిప్పీన్స్ కీలకంగా ఉంది. ముఖ్యంగా వాణిజ్యం, సముద్ర భద్రత, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అనుసంధానం వంటి అంశాల్లో భారత్-ఆసియాన్ సహకారం కొనసాగుతోంది. మోదీ యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా ఈ సంబంధాలకు మరింత ప్రాధాన్యం ఇస్తున్నారు. మార్కోస్ భార్య లూయిస్ అరనెటా-మార్కోస్‌తో కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి కూడా సమావేశమయ్యారు. మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి, మహిళలను సమాన భాగస్వాములుగా ముందుకు తీసుకెళ్లాలన్న భారత్ ఆలోచనను ఆమె వివరించారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో మోదీ సమావేశమయ్యారు. బ్రిక్స్‌లో దక్షిణాఫ్రికా కీలక సభ్యదేశంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు, వాణిజ్య విధానాల్లో పరిణామాలు, సాంకేతిక అభివృద్ధి, వాతావరణ మార్పుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు కొత్త అవకాశాలను సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని రమాఫోసా ఇప్పటికే పేర్కొన్నారు. కేవలం ఒకరికొకరు వస్తువులు అమ్ముకోవడం మాత్రమే కాకుండా, ఉత్పత్తి, సాంకేతికత, పెట్టుబడులు, పరిశ్రమల రంగాల్లో లోతైన భాగస్వామ్యాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మోదీ-రమాఫోసా భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఉగాండా, బురుండితోనూ భేటీలు**

ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపోతో మోదీ భేటీ అయ్యారు. 2026 బ్రిక్స్ సదస్సులో పాల్గొంటున్న 10 భాగస్వామ్య దేశాల్లో ఉగాండా కూడా ఉంది. భారత్ అధ్యక్షతన జరుగుతున్న బ్రిక్స్ సదస్సు ద్వారా ఆఫ్రికా దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఆఫ్రికన్ యూనియన్ ప్రతినిధిగా బ్రిక్స్ సదస్సుకు హాజరైన బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే న్దాయిషిమియేతోనూ మోదీ సమావేశమయ్యారు. గ్లోబల్ సౌత్ దేశాల ఉమ్మడి ప్రయోజనాలపై భారత్ దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదే సమయంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో సమావేశమయ్యారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలతో పాటు ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు చర్చించారు.

**ఇక మాటలు కాదు- చేతల్లో ఫలితాలు!**

మరోవైపు 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సందర్భంగా మోదీ కీలక సందేశం ఇచ్చారు. బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ప్రపంచం నుంచి ఈ కూటమిపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పారు. ఇక కేవలం ఆలోచనలు, హామీలు చెప్పడం మాత్రమే సరిపోదని.. స్పష్టమైన ఫలితాలను చూపించాల్సిన సమయం వచ్చిందని మోదీ స్పష్టం చేశారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్‌పై గ్లోబల్ సౌత్ దేశాల నమ్మకం పెరుగుతోందని మోదీ అన్నారు. విపత్తుల నిర్వహణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సహకారం, పర్యావరణం వంటి రంగాల్లో భారత్ చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించారు. బ్రిక్స్ సహకారం కేవలం ప్రభుత్వాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలు, రైతులు, పరిశోధకులు, మహిళలు, యువత, సామాన్య ప్రజలకు చేరాలని ఆకాంక్షించారు.

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది



చైనా విషయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల ద్వైపాక్షిక సమావేశం జరిగిన మరుసటి రోజే, కేంద్రంపై ప్రశ్నల వర్షం కురిపించింది. చైనా ముందు మోదీ సర్కార్ "వ్యూహాత్మకంగా లొంగిపోతోందని" కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. చైనా విషయంలో ప్రభుత్వ మాటలకు, చేతలకు ఏమాత్రం పొంతన లేదని ఆయన విమర్శించారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతలే ఇరు దేశాల మధ్య సత్సంబంధాలకు అత్యంత కీలకమని చైనా అధ్యక్షుడికి ప్రధాని మోదీ స్పష్టం చేసిన మరుసటి రోజే కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు జైరాం రమేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రధాని మోదీ ముందు నాలుగు కీలక ప్రశ్నలను ఉంచారు.

1. భారత భూభాగంలోకి ఎవరూ ప్రవేశించలేదని, మన పోస్టులు ఏవీ చైనా ఆధీనంలో లేవని 2020 జూన్ 19న మీరు చేసిన ప్రకటన, గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో చర్చల్లో మన స్థానాన్ని బలహీనపరిచిందా? తూర్పు లధఖ్‌లోని అనేక ప్రాంతాల్లో సంప్రదాయ పెట్రోలింగ్, పశువుల మేత హక్కులను భారత్ కోల్పోయిందన్న ఆరోపణలపై మీ సమాధానం ఏమిటి?

2. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు పెరిగాయని, అనేక పెట్రోలింగ్ పాయింట్లకు మన సైనికులకు ప్రవేశం లేకుండా పోయిందని వార్తలు వస్తున్నాయి. అరుణాచల్‌లోని పట్టణాల పేర్లను చైనా మార్చడం, దానిని 'దక్షిణ టిబెట్'గా పేర్కొనడం, బ్రహ్మపుత్ర నదిపై 60,000 మెగావాట్ల మెడాగ్ మెగా-డ్యామ్‌ను నిర్మించడం వంటి చర్యలతో మన ఈశాన్య రాష్ట్రాల నీటి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?

3. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు చైనా అండగా నిలిచిందని 2025 జులై 4న ఆర్మీ ఉన్నతాధికారి లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ స్పష్టంగా చెప్పారు. కానీ, 2026 ఆగస్టు 25న మాజీ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ దీనికి పూర్తి భిన్నమైన ప్రకటన చేశారు. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు వాతావరణాన్ని మార్చే వ్యూహంలో భాగంగానే ఈ వైఖరిలో మార్పు వచ్చిందా?

4. చైనాతో మన వాణిజ్య లోటు రికార్డు స్థాయికి ఎందుకు చేరనిచ్చారు? 2025-26 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య లోటు 112.6 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది మన పరిశ్రమలను, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈ రంగాన్ని నాశనం చేస్తోంది. కీలకమైన ముడిసరుకులు, విడిభాగాల కోసం చైనాపై ఆధారపడటం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ ఆమోదయోగ్యం కాని పరిస్థితిని మార్చడానికి మీ వద్ద ఉన్న రోడ్‌మ్యాప్ ఏమిటి?

ఈ ప్రశ్నలతో కాంగ్రెస్ పార్టీ, చైనా సరిహద్దు భద్రత, ఆర్థిక సవాళ్లపై కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుబట్టింది. ఈ అంశాలపై ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.

# ఏపీకి 'అల్పపీడనం' ముప్పు



ఎల్‌నినో ప్రభావంతో ముఖం చాటేసిన వరుణుడు కరుణిస్తుండటంతో ప్రజలు, రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. శనివారం సాయంత్రం రాష్ట్రంలో అనేత ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. మరోవైపు అల్పపీడన ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని, 24 గంటల్లో ఇది విదర్భ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో నేడు(ఆదివారం) ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. దక్షిణ కోస్తాలో ఓ మోస్తరు వానలు, రాయలసీమలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కోనసీమ జిల్లా మలికిపురంలో అత్యధికంగా 79.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరులోని శారదా కాలనీలో 50.18 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లా గుణదలలో 49, కృష్ణా జిల్లా నందమూరులో 38.5, పోలవరం జిల్లా కూనవరంలో 32.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

తిరుమలలో భారీ వర్షం: శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న వేళ తిరుమలలో భారీ వర్షం కురిసింది. తిరుమల వ్యాప్తంగా రోడ్లపై నీరు ప్రవహించింది. ఇటీవల వరుణయాగం పూర్తిచేసుకున్న అనంతరం శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటి ప్రవాహంతో కనిపించాయి. భక్తులు ఆలయ సమీపంలోని వాహన మండపం, రాంభగీచ ఎదురుగా ఉన్న షెడ్లలో తలదాచుకున్నారు. కొన్ని రోజులుగా ఎండవేడిమితో ఇబ్బంది పడుతున్న భక్తులు వర్షంతో ఉపశమనం పొందారు.

### కోనసీమలో జోరువాన

అల్పపీడనం ప్రభావంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వర్షం దంచికొట్టింది. శనివారం జిల్లావ్యాప్తంగా సగటున 37.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆయుర్వేద వైద్యశాలల ముందు భారీగా వర్షపు నీరు నిలిచింది. అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం సమీపంలో అమలాపురం- రావుల పాలెం ప్రధాన రహదారిపై చెట్టు కుప్పకూలింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు.

పొల్లూరు జలపాతం ప్రమాదకర స్థాయిలో: అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. కొయ్యూరు, ముంచింగిపుట్టు, జీకే వీధి, పెదబయలు మండలాల్లో ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది. శనివారం కొయ్యూరులో 36.4 మిల్లీమీటర్లు, ముంచింగిపుట్టులో 28.6, జీకే వీధిలో 26.6, పెదబయలులో 19.4, చింతపల్లి 18.8, అరకులోయలో 12.2, పాడేరులో 7.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొల్లూరు జలపాతం ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. జలపాతం వద్ద పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

### నీటిమునిగిన నిడదవోలు బస్టాండ్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు బస్టాండ్ జలమయమైంది. చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్‌లో నీరు నిలబడిపోతుంది. మురుగునీరుతో పాటు కలిసిపోయి ప్రాంగణంలో ప్రవహించడంతో ప్లాట్‌ఫామ్‌ల్లోకి చేరుకునేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య వేధిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఓసారి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కందుల దుర్గేష్ బస్టాండ్ నీట మునిగినప్పుడు పరిశీలించారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లో వాన నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తుల సంస్థ, ఆర్?టీజీఎస్ అందించే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయాలని హోంమంత్రి దిశానిర్దేశం చేశారు.

# నాగబాబుకు జోడు పదవుల రచ్చ..



**గుంటూరు :** జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ (కేబినెట్ హోదా) కొణిదెల నాగబాబు చిక్కుల్లో పడ్డారా?. ఆయనకు జోడు పదవుల వివాదం తలనొప్పిగా మారబోతుందా?. సోషల్ మీడియా వేదికగా అదే చర్చ జరుగుతోంది.. జోడు పదవుల అంశం తెరపైకి వచ్చింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం జోడు పదవులు ఉండకూడదంటూ సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది. గతంలో జయా బచ్చన్‌పై జోడు పదవులతో అనర్హత వేటు పడిందని.. ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబుపై అనర్హత వేటు పడుతుందని కొందరు ట్వీట్‌లు చేశారు.ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ నాగబాబును ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించి కేబినెట్ హోదా కల్పించింది. ఆయన జీతభత్యాలు, అలవెన్సులకు సంబంధించి జీవోలో పేర్కొన్నారు. అయితే ఏదైనా ఉభయ సభల్లో సభ్యులుగా ఉన్నవారు ఇతర లాభదాయక పదవుల్లో ఉండకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ)ని గుర్తు చేశారు.. ఒక వ్యక్తి అటు కేంద్ర ప్రభుత్వంలో కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంలో కానీ లాభదాయకమైన పదవిలో ఉంటే.. వారి రాష్ట్ర శాసనసభ లేదా శాసనమండలి సభ్యుడిగా పదవిలో కొనసాగడానికి అనర్హుడవుతారని రాజ్యాంగంలో స్పష్టం ఉందని పేర్కొన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తూ ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా, నెలకు 3.80 లక్షల రూపాయల జీతభత్యాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది నూటికి నూరు శాతం ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) కిందకు వస్తుంది కాబట్టి ఎమ్మెల్సీ నాగబాబు మీద అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు. నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఉండగానే మళ్లీ ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి కేబినెట్ ర్యాంకుతో ఇవ్వడం, వేతనం పొందడం రాజ్యాంగ విరుద్ధమనేది కొందరి వాదన.. ఇదే అంశాన్ని ట్వీట్‌లో ప్రస్తావించారు.గతంలో జయాబచ్చన్‌పై ఇలాగే అనర్హత వేటు పడిందంటున్నారు. జయా బచ్చన్ గతంలో సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సమయంలో.. మళ్లీ ఉత్తరప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ పదవి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) పరిధిలోకి వస్తుందని ఎన్నికల సంఘం పేర్కొంది. జయా బచ్చన్ రాజ్యసభ ఎంపీ పదవిపై మార్చి 2006లో అనర్హత వేటు పడింది. జయా బచ్చన్ మాత్రమే కాదు మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయని చెబుతున్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ) ప్రకారం.. ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి ప్రభుత్వం నుంచి వేతనం, ప్రతిఫలం వచ్చే మరో లాభదాయక పదవి (ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్)లో ఉండకూడదు. ఒకవేళ లాభదాయక పదవిని చేపడితే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ రూల్‌నే ప్రధానంగా నాగబాబు విషయంలో ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో నాగబాబుపై అనర్హత వేటు పడకుండా ఏపీ ప్రభుత్వానికి మరో వెసులుబాటు కూడా ఉందనే వాదన వినిపిస్తోంది. ఇక్కడ మినహాయింపు చట్టాన్ని ప్రధానంగా గుర్తు చేస్తున్నారు. ఈ చట్టం ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేకంగా చట్టం చేసి కొన్ని పదవులకు ఈ అనర్హత నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కూడా ఉందని కొందరు గుర్తు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛన్ల చెల్లింపు అనర్హతల తొలగింపు చట్టం, 1953 ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కార్పొరేషన్లు, సొసైటీలు, కమిటీల ఛైర్మన్ పదవులను ఈ మినహాయింపు జాబితాలో చేరుస్తుంది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిని.. అనర్హతల తొలగింపు చట్టం ప్రకారం.. మినహాయింపు పొందిన పదవిగా గుర్తించాల్సి ఉంటుంది. అప్పుడు న్యాయపరంగా ఎలాంటి చిక్కులు ఉండవనే మరో వాదన తెరపైకి వచ్చింది. రెండు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఒక పదవికి మాత్రమే ఆర్థిక వేతనం తీసుకోవడం, రెండో పదవికి అలవెన్సులను కేవలం అధికారిక ఖర్చులకు మాత్రమే పరిమితం చేయొచ్చు. అప్పుడు లాభదాయక పదవి వివాదం రాకుండా చూడొచ్చు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు పదవిని అనర్హతల తొలగింపు చట్టం పరిధిలోకి తీసుకొచ్చినా.. నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాల విషయంలో మార్పులు చేస్తే చట్టబద్ధమైన పదవిగా మారుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తావిస్తున్న అంశాలపై ఏపీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# రేసులోకి వచ్చిన ఆనం

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రస్తుతం యాక్టివ్ పాలిటిక్స్‌లోనే ఉన్నారు. ఆయన రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించలేదు. అయితే.. ఆయన రిటైర్ అవుతున్నారని.. ఆయన వారసుడు ఎవరు ? అంటూ.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, కూటమి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనం విషయం తరచుగా తెరమీదికి వస్తోంది. దెబ్బకు డిలీట్ ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నారని చెబుతున్నారు. కానీ, ఆనం ఎక్కడా అసలు ఈ విషయం చెప్పలేదని అంటున్నారు. రిటైర్మెంట్ గురించిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని అంటున్నారు. మంత్రిగా ఆయన ప్రస్తుతం ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పనుల్లో (రోడ్ల విస్తరణ, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి) పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారు. దీంతో ఇప్పుడు ఆనం యూటర్న్ తీసుకున్నారన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మరో మూడేళ్ల తర్వాత.. పోటీకి రెడీ కాలేరన్న వాదన సహజం. అయితే.. ఆత్మకూరుతో తనకు ఉన్న బంధం నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి రెడీ అవుతానంటూ.. తన అనుచరులకు చెపుతున్నారట. కాబట్టి ప్రస్తుతానికి ఆత్మకూరు బరిలో వేరే వారు వస్తారనే ప్రశ్నే లేదు; ఆయనే అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే పోటీ చేయను న్నారు.. అని అంటున్నారు.టీడీపీ ఆలోచన మరో విధంగా ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆనం.. టీడీపీ తరపున ఆత్మకూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ నిర్ణ యించింది. ప్రధానంగా.. నారా లోకేష్ నాయకత్వాన్ని పెంచే దిశగా సమాలోచనలు చేస్తున్న దరిమిలా.. వృద్ధ నేతలను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆనంను నామినేటెడ్‌పదవికి షిఫ్ట్ చేసి.. ఆత్మకూరును వేరే వారికి ఇచ్చే ఆలోచనలో ఉన్నారన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. కానీ, ఆనం మాత్రం.. ఈ విషయాలు వెలుగు చూస్తున్న క్రమంలో మరింత యాక్టివ్ అవుతుండడం గమనార్హం.

## కేంద్ర పథకాల నిధులపై ఏపీ ప్రభుత్వం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

14,109 కోట్లు, 2025-2026లో రూ.15,126 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు రాబట్టడంతో పాటు అవి సకాలంలో ఖర్చయ్యేలా సీఎం చంద్రబాబు ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లకు మార్గదర్శనం చేస్తున్నారు. ఈ ఏడాది నాలుగో విడత నిధులు కేంద్రం నుంచి మంజూరు కావాల్సి ఉంది. ఆ మొత్తం కూడా సమకూరితే గత రెండు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మొత్తానికి సమానంగా ఈ ఒక్క ఏడాదిలోనే సాధించినట్లు అవుతుంది. 2024-2025, 2025-2026 ఆర్థిక సంవత్సరాల్లో ఉమ్మడి పథకాలకు కేంద్ర, రాష్ట్ర వాటాలు కలిపి రూ.38,115 కోట్లు వెచ్చించారు. తద్వారా రెండు కోట్ల మందికి లబ్ధి చేకూరింది.

ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో ఏపీకి కేంద్ర పథకాల కింద తొలి విడతలో వచ్చిన రూ.8694 కోట్లు ఇప్పటికే వెచ్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.10,552 కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ కాగా, వాటికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కలిపి మొత్తం రూ.18,516 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. మొత్తం 23 ప్రభుత్వ శాఖల్లో ఆరింటికి కేంద్రం ఈ సంవత్సరం రూ.1000 కోట్లకు మించి మంజూరు చేసింది. ఒక్క పంచాయతీరాజ్ శాఖకే రూ.11,184 కోట్లు మంజూరుకాగా, ఇప్పటికే రూ.4461 కోట్లు రాష్ట్ర ఖజానాకు జమయ్యాయి. గృహనిర్మాణ శాఖకు రూ.2500 కోట్లు, ప్రాథమికోన్నత విద్యకు రూ.2351 కోట్లు, వైద్యారోగ్యశాఖకు రూ.2232 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమానికి రూ.1398 కోట్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖకు రూ.1210 కోట్ల చొప్పున మంజూరయ్యాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేలా కేంద్రం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ కింద వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కేవలం రూ.2255 కోట్లు మాత్రమే వెచ్చించింది. ఈ పథకం గడువు ముగిసేలోగా ఏపీలోని 95.44 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరలేదు. ఎన్డీయే సర్కార్ ఏర్పడ్డాక కేంద్రంతో చర్చించి, పథకం గడువు పొడిగింపజేయడంతో పాటు నిధుల సాధనపై దృష్టి పెట్టింది. ఈ సంవత్సరం కేంద్రం రూ.2631 కోట్లు కేటాయించింది.

పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించే పోషణ్ 2.0 పథకంలో ఏపీకి రూ.971 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో 20 లక్షల మందికిపైగా లబ్ధి కలగనుంది.

## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన



-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హరి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 441 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. శనివారం సాయంత్రానికి రాజీకి అవకాశమున్న 2,22,770 కేసులను ఇరువర్గాల మధ్య సామరస్యపూర్వకంగా పరిష్కరించారు.

హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం నాలుగు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ ఆలపాటి గిరిధర్, జస్టిస్ చింతలపూడి పురుషోత్తంకుమార్‌లు ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 76 కేసులను పరిష్కరించారు. రూ.1.26 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. అలాగే విశాఖపట్నంలోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్(డీఆర్టీ) బెంచ్‌లో 13 కేసులను పరిష్కరించి రూ.46.11 కోట్ల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీచేశారు.

### సామరస్యపూర్వకంగా పరిష్కరించడం

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గురజాల కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 43 ఏళ్లనాటి 71.51 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అప్పీళ్లను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం విశేషం. సుదీర్ఘ కాలం కొనసాగిన భూసేకరణ వివాదానికి పరస్పర అంగీకారంతో తెరపడింది. దీంతో భూములిచ్చిన రైతులకు ఉపశమనం లభించింది. మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం 1983లో 71.51 ఎకరాలు సేకరించారు.

ఈ వ్యవహారమై గురజాలలోని పదో అదనపు జిల్లా కోర్టులో 24 అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఈ అప్పీళ్లను ఇరుపక్షాల మధ్య సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చిన రైతులు, పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులను గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి(పీడీజే) బి.సాయి కల్యాణ చక్రవర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందించారు.

### గుంటూరు జిల్లా న్యాయశాఖ మరో రికార్డు

రాష్ట్రస్థాయిలో సివిల్ కేసుల పరిష్కారంలో ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయశాఖ మరోసారి రికార్డు సృష్టించింది. జాతీయ లోక్ అదాలత్‌లో వరుసగా ఆరోసారి మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తి కృషితో ఇది సాధ్యమైంది. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,041 సివిల్ కేసుల పరిష్కారంతో ఉమ్మడి గుంటూరు జిల్లా తొలిస్థానంలో, 489 కేసుల పరిష్కారంతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో, 446 కేసుల పరిష్కారంతో కృష్ణాజిల్లా మూడోస్థానంలో నిలిచాయి.

## పిడుగుపాటుతో నలుగురు మృతి..

పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు గురై నలుగురు వ్యక్తులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగపూట నాలుగు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొనడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారిని ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

### అసలేం జరిగింది?

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రకృతి బీభత్సంలో పిడుగులు పడి వేర్వేరు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### మృతుల వివరాలు..

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తలపనేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. ఆ తీవ్రమైన శబ్దానికి భయపడి గుండెపోటుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా, కాకాని శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మేకల వెంకాయమ్మ (60) కూడా తన ఇంటి వద్ద పిడుగు పడిన భారీ శబ్దానికి గుండె ఆగి మరణించారు. మరో రెండు ఘటనల్లో, పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యాకలవారిపాలెంకు చెందిన మరో రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు నేరుగా గురై ప్రాణాలు విడిచారు. పొలాల్లో పనుల్లో ఉన్న సమయంలో ఈ దుర్ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ పిడుగుల కారణంగా రెండు వేర్వేరు గ్రామాల్లో మూడు ఆటోలు, పలు కొబ్బరి, మామిడి చెట్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ: తాడేపల్లి మోహనరావు

**పెంటపాడు సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మానవతా పెంటపాడు మండల శాఖ ఆధ్వర్యంలో 200 మట్టి వినాయక విగ్రహాలను ఆదివారం ఉచితంగా పంపిణీ చేసినట్లు మానవతా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ తాడేపల్లి మోహనరావు పేర్కొన్నారు.మానవతా సంస్థ ప్రజలలో మమేకమై అనేక ఉచిత సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాడేపల్లి మోహనరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకోవాలని, అందరూ మట్టి విగ్రహాలతోనే పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.రసాయనిక విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, మంచినీటి చెరువులు, కాలువలు కలుషితమవుతాయని, భక్తితో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై



ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు పర్యావరణ పనితీరు సూచీ ఒక శక్తివంతమైన సాధనమని, 2022 నాటి పర్యావరణ పనితీరు సూచీలో భారతదేశం 180వ స్థానంలో నిలిచిందని, ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మానవతా కార్యవర్గ సభ్యులు రాంబరికెల రాజుకుమార్, మీసాల సత్యనారాయణ, విపర్తి వినాయకుడు, ఏలూరి వీరస్వామి, నల్లమిల్లి ప్రభాకర్ రెడ్డి, వంకాయల ప్రసాద్, వంకాయల రత్నకుమార్, ఎల్ఐసీ ఏజెంట్ వెంకటేశ్వరరావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా టీడీపీ -- ఎంపీ గంటి హరీష్, టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య







**రాజోలు 13, సెప్టెంబర్ ( మీ వార్త ప్రతినిధి ):**అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య ఆహ్వానం మేరకు ఆదివారం పార్టీ శ్రేణులతో "చిట్ చాట్" గా మాట్లాడేందుకు శివకోటి గ్రామం లోని పార్టీ కార్యాలయానికి విచ్చేసారు. ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమూల్య ఎంపీ హరీష్ పార్టీ ఆఫీసుకు రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కరుడుగట్టిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతమని పార్టీ ఆదేశాల ప్రకారం ఏ కార్యక్రమం నిర్వహించమన్నా కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో అంకితభావంతో చేస్తారని ఆమె అభినందించారు. గతంలో సర్, ఇప్పుడు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని100% పూర్తి చేయడాన్ని ఆమె గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలన్నీ నన్ను ఉత్తేజపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. తనను ఇన్చార్జ్ గా నియమించి పార్టీ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం పట్ల పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, సుజయకృష్ణ రంగారావు రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలకు కానీ ఇన్చార్జ్ లకు కానీ వారిపై కొన్ని బాధ్యతలు ఉంటాయని నియోజకవర్గంలో ఉన్న సమస్యలను నిరంతరం చర్చించుకుంటూ వాటి పరిష్కార దిశగా మనం పయణించాలని, నియోజకవర్గం నుండి ఎటువంటి సమస్యలు తల ఎత్తడం లేదని దానికి కారణం అందరినీ సమన్వయం చేసుకుంటూ నడుస్తున్న అమూల్య కారణమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలైనా కూటమి కార్యక్రమాలైనా స్థానిక శాసనసభ్యుల వారితో సంప్రదిస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.అలాగే రాజోలు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నిలబడ్డారు అంటే అత్యధిక మెజారిటీతో గెలుస్తారు. కానీ ఇప్పుడు మనం కూటమి ప్రభుత్వంలో ఉన్నాము కాబట్టి కూటమి పార్టీలతో సమన్వయంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే పైన మా అందరి దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను విస్మరించకూడదని వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకూడదనిసిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లుగా ఎంపీ తెలియజేశారు. మన ముందు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని మనకోటమే ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సరి సమానంగా చేసుకుంటూ వెళ్తున్నామని వాటిని ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తిస్తుందని, వారందరినీ రాబోవు రోజుల్లో అభినందించే కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. అలాగే గొడ్డలి పార్టీ వాళ్ళు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారని మెగా డీఎస్సీ పై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని అటువంటి వాటిని సమర్థవంతంగా మనం తిప్పుకొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పార్టీ శ్రేణుల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి అడబాల రమాదేవి శేషారావు, మండల పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు కదలి ఏడుకొండలు, అడబాల సాయిబాబా, గోనిపాటి రాజు, ఆరుమిల్లి భాను, పప్పుల రమేష్, విత్తనాల జానకిరామ్, కాకి లక్ష్మణరావు, కసుకుర్తి త్రినాధస్వామి, కట్టా సూరిబాబు, చెల్లింగి సత్యనారాయణ, శ్రీమతి మంగెన భూదేవి, సర్పంచ్ శ్రీమతి కదలి దుర్గాదేవి రాజేష్, శ్రీమతి చింతపల్లి నాగలక్ష్మి, తెలుగు యువత కదలి రమేష్, జిల్లెళ్ళ పావెల్ రెడ్డి, నందూరి యువకిశోర్, చిట్టూరి సంతోష్, గొల్ల జస్పాల్ చిగురుపాటి ఆనంద్, దొంగ సాయికృష్ణ, పొన్నాల విజయ్ మరియు పప్పుల శివప్రసాద్, కొండా కిషోర్, పులగం రమేష్, ఆదినారాయణ, కటికిరెడ్డి సత్యనారాయణ, గోపాలకృష్ణ, ఉంద్రు రామకృష్ణ, కదలి వెంకటరమణ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# యువతన చైతన్యవంతంగా మార్చడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర

**జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ; సెప్టెంబర్ 13 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** యువతను చైతన్యవంతంగా మార్చే ప్రయత్నంలో ఎన్ఎస్ఎస్ సహాయపడుతుందని, ప్రతి సామాజిక కార్యక్రమానికీ ఎన్ఎస్ఎస్ చైతన్యవంతులుగా మారుస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల అధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు, విజ్ఞానంతోపాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో జాతీయ సేవా పథకాన్ని (ఎన్ఎస్ఎస్) ప్రారంభించారని అన్నారు. జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను వారంరోజులపాటు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లాస్థాయిలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామని అన్నారు. 24న జరిగే ముగింపు కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారులను సత్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు చెల్లబోయిన రంగారావు, పి అనిల్ దేవ్, ఎస్ రామయ్య, అమూల్య రావు, బొమ్మదేవర ప్రభాకర్, మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు.




# కోనసీమ ఆహారనిధి ఆధ్వర్యంలో పలు చోట్ల మట్టి విగ్రహాల పంపిణీ



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్,** 13 కోనసీమ ఆహారనిధి మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈదరపల్లిలో బండారు సురేష్, అద్దంకి చిన్న నేతృత్వంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమాన్ని సురేష్ వాళ్ళ చిన్ననాటి గురువర్యులు స్కూల్ ఉపాధ్యాయులు అయినా పారిపూడి పల్లయ్య శర్మ గారి చేతులమీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆహారనిధి అధ్యక్షులు వీరంశెట్టి సతీష్, అడపా కోటేశ్వరరావు, కర్రీ నాగబాబు, మూర్తి మాస్టర్, అద్దంకి చంద్రరావు,కొప్పుల తాతాజీ,చింతపల్లి చిన్నా,మోరం బుజ్జి, గోకరాకొండ స్వామీ,సుధా నరసింహారావు,గంధం బ్రహయ్య, అడపా భవాని, వీరు ఘట్టం, నిమ్మకాయల రాజేష్,దోసూరి కాశి, పోతుల సూర్యరావు,పోతుల చిన్నా,అద్దంకి వెంకన్నబాబు,అద్దంకి సూరిబాబు,అద్దంకి త్రిమూర్తులు, దూడల శ్రీను, అడపా మాణిక్యం,గంధం విష్ణు,కొప్పుల జతిన్,ర్.కె.నాయుడు ఆకుల, వెధుల్లాపల్లి అయ్యప్ప,దాసం బాలకృష్ణ వాసిరెడ్డి చిన్నారి, దోసూరినాగు, దోసూరి వెంకటేష్,మరియు గ్రామ పెద్దలు, జనసేన నాయకులు, ఆహరనిది సభ్యులు,దోసూరి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు, యువకులు పాల్గొని గణపతి మోరియా అంటూ మట్టి వినాయకులనే పెట్టుకుందాం అని నినాదాలు ఇచ్చారు.

# గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

**జనసేన నాయకులు- లింగం నాగేశ్వరరావు**



**పెడన సెప్టెంబర్ 13(మీ వార్త ప్రతినిధి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెడల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు లింగం నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు.అవకాశం ఉన్నచోట మట్టి గణపతులనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని లింగం నాగేశ్వరరావు సూచించారు. గణనాథుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.వినాయక చవితి సందర్భంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలు ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలన్నిటికీ ఉచితంగా విద్యుత్ అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా లింగం నాగేశ్వరరావు గుర్తు చేస్తూ, ప్రజలందరూ సంతోషకరమైన ఆనందకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు.

# శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో 400 మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ



**భీమవరం: సెప్టెంబర్ 13: మీ వార్త ప్రతినిధి:** భీమవరం శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో 400 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మట్టి వినాయక ప్రతిమల వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా, పర్యావరణహితమైన మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని విద్యార్థులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎ. అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ బి. మావుల్లు, ఏ.ఓ. జయ్‌కుమార్, న్.స్.స్. ప్రోగ్రామ్ ఆఫీసర్ బ్రహ్మం, అధ్యాపకులు, న్.స్.స్. విద్యార్థులు మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

# మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం

**పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్**



**పాయకరావుపేట, సెప్టెంబరు 13 :** మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడుకుందామని పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. మహీంద్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని 200 మట్టి వినాయక విగ్రహాలను, వినాయక వ్రత పుస్తకాలను ఆదివారం పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు రంగురంగుల విగ్రహాలు మాని, మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంతిన అనిల్, కట్టా వీరబాబు, మేడిశెట్టి రామకృష్ణ నారాయణ( దివాణం), పెదిరెడ్డి శ్రీను, జగతా వీరబాబు, వామాల శ్రీను, గంటా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని ప్రతిమలు పూజా పుస్తకములు పంపిణీ చేసిన జనసేన పార్టీ నాయకురాలు పిప్పళ్ళ సుప్రజ

**మొగల్తూరు : సెప్టంబర్ 13. మీ వార్త జిల్లా ప్రతినిధి.**
మొగల్తూరు వినాయక చవితి పండగ సందర్భంగా నరసాపురం నియోజకవర్గం పలు గ్రామాల్లో మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటి పాలెం గ్రామంలో భక్తులకు మట్టి వినాయకుడు ప్రతిమలు, పూజా పుస్తకాలు, నరసాపురం పట్టణానికి చెందిన సమాజ సేవకురాలు, జనసేన పార్టీ వీర మహిళ, ప్రముఖ న్యాయవాది పిప్పళ్ళ సుప్రజ ఆమె భర్త సురేష్ బాబు, కుమార్తె రేషిక సహకారంతో భక్తులకు సుమారుగా పదివేల మట్టి వినాయకుని ప్రతిమలు, పూజా పుస్తకములు,ఆదివారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి భక్తులకు అందజేశారు ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను నా కుటుంబ సభ్యులతో కలిసి గత ఐదు రోజుల నుండి భక్తులకు వివిధ గ్రామాల్లో మట్టి వినాయకుని ప్రతిమలు, పూజా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు అలాగే ఈ సేవా కార్యక్రమాలు గత 15 సంవత్సరాల నుండి చేస్తున్నానని జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లో ఎవరికి ఏకష్టం వచ్చిన నావంతు సహాయసహకారాలు ఇప్పటివరకు అందించాను అన్నారు నేను ఇలా సేవా



కార్యక్రమాల్లో పాల్గొనడానికి ముఖ్యమైన కారకులైన కొణిదల పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నాను నేను ఈ సమాజ సేవలో పాల్గొడానికి పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు అలాగే నియోజవర్గంలో సేవ చేసే స్ఫూర్తి దాతలు ఎవరైనా ఉంటే విద్యార్థిని విద్యార్థులకు, వితంతులకు, అనాధలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు బ్లైండ్స్, వృద్ధులకు,, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని అన్నారు. అలాగే ఈ మట్టి వినాయకుని ప్రతిములు భక్తులకు అందించడానికి కారణం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడటం వల్ల మట్టిలో కలుషితమై ఎన్నో ఆనారోగ్యాలకి గురవుతున్నారు అలా కాకుండా స్వచ్ఛమైన మట్టితో వినాయకుని ప్రతిమలు ఇంట్లో పూజించిన తర్వాత ఆ ప్రతిమలు నీటిలో కలిపిన తర్వాత ఎటువంటి కలుషితం అవ్వదన్నారు అందుకే తన వంతుగా భక్తులకు మట్టి ప్రతిమలు వంతుగా భక్తులకు మట్టి ప్రతిమలు అందజేశామన్నారు భక్తులు కళ్ళల్లో ఆనందభాష్పాలు వెల్లువెత్తడంతో నాకు చాలా సంతోషంగా ఉందన్నారు భక్తులు మొదటి పండగ వినాయక చవితి చాలా సంతోషంగా చేసుకుని వాళ్ళ ఇంట్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు ఆమె ఇలాచేయడం అభినందినీయమని గ్రామ ప్రజలు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపారు ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, పిప్పళ్ళ శాంభవి, అంబిక, సమాజ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి వారి వీధిలోని వినాయక చవితి ఉత్సవ కమిటీవారికి రూ.10 వేలు చందా ఇచ్చిన డాక్టర్ చల్లా.



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,** సెప్టెంబర్,13 వినాయకచవితి పండగ వేళ జరుగుచున్న గణపతి నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రం ఆలమూరు లోని పసుపులేటి వారి వీధిలో ఏకదంతాయ యూత్ వినాయక చవితి ఉత్సవ కమిటీవారికి ఆదివారం రూ.10 వేలు చందా ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లా తనయుడు యువ పారిశ్రామికవేత్త చల్లా సుధీర్ కుమార్,పైడికొండల దుర్గాప్రసాద్,పైడికొండల వెంకటేష్, చిన్నం సాయి ఆదిత్య,ఆచంట నాగ సాయి,టేకి శివగణేష్,కాశిపూడి రామకృష్ణ,కొమ్మిశెట్టి సుధీర్,కొమిశెట్టి ఫృధ్వి,బాదంపూడి గణేష్,బాదంపూడి అంజి,చిన్నం వాసు,కొమ్మిశెట్టి నందకిషోర్,పాముల కుమార్ సాయి,పాముల యశ్వంత్,పందిరి సందీప్,షేక్ అలీ,ఆదుర్తి శ్రీను,మారిశెట్టి నాగేంద్ర,మారిశెట్టి వీరబాబు,చిన్నం త్రినేష్,షేక్ వల్లి,రేలంగి దుర్గ సాయి,మార్గాని రాకేష్,వాస కేశవ,వాస కుమార్, షేక్ కరిముల్లా,మిత్తన బన్నీ,మిత్తన సన్నీ,కాశి గుడి వెంకీ,పంతాల సూర్య,పంతాల నాగేంద్ర,గుత్తుల సంతోష్,కడియాల వెంకటేష్,చిన్నం హర్ష,చల్లా కిషోర్,చల్లా నవీన్,చిన్నం బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అపరభగీరథుడు నారా చంద్రబాబు నాయుడు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పశ్చిమ టీడీపీ శ్రేణులకు వెలిగొండ -- శ్రీశైలం పర్యటన**

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో 10 బస్సుల్లో 450 మంది నాయకులు, కార్యకర్తల సందర్శన**

**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
ప్రకాశం, రాయలసీమలను కొనసీమగా మార్చగల నాయకుడు వాటర్ మ్యాన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అపరభగీరథుడు "నారా చంద్రబాబు నాయుడు" అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన "ఇంటింటికి కూటమి ప్రభుత్వం -- సంక్షేమ విజయాలు" డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక ప్రోత్సాహకంగా వెలిగొండ ప్రాజెక్టు, శ్రీశైలం దేవస్థానం పర్యటనను ఏర్పాటు చేశారు. ఆదివారం శ్రీనివాసరావుపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి 10 బస్సులను ప్రారంభించారు. ఈ పర్యటనలో సుమారు 450 మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.
పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన కార్యకర్తలు ప్రధాన టన్నెల్ ప్రాంతం, నీటి ప్రవాహ మార్గాలు, ఫీడర్ కాలువలు, 40 కిలోమీటర్ల ప్రధాన కాలువ వ్యవస్థతో పాటు ప్రాజెక్టు నిర్మాణ విశేషాలను పరిశీలించారు. కరువు ప్రాంతాలకు జీవనాడిగా మారిన ఈ ప్రాజెక్టు ద్వారా చేరుతున్న నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీశైలం క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి "నారా చంద్రబాబు నాయుడు" రూపొందించిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తలు అత్యంత బాధ్యతతో నిర్వహించారని తెలిపారు. కేవలం 20 రోజుల్లోనే కార్యక్రమాన్ని పూర్తి చేసి రాష్ట్రవ్యాప్తంగా 7వ స్థానంలో నిలవడం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ శ్రేణుల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని



విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతగా ఈ పర్యటన ఏర్పాటు చేశామని, అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదని, ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకొచ్చే మహత్తర ప్రాజెక్టులేనని పేర్కొన్నారు. అందుకే అమరావతి కాకుండా వెలిగొండ ప్రాజెక్టును సందర్శనకు ఎంపిక చేశామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు అనేది కేవలం ఒక నీటిపారుదల ప్రాజెక్టు కాదని, అది చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదల, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 1996లో శంకుస్థాపన జరిగిన ఈ ప్రాజెక్టు ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నప్పటికీ, చివరకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ప్రజలకు అంకితం కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. "వెలిగొండ అనేది ఒక సాధారణ ప్రాజెక్టు కాదు. ఇది మూడు దశాబ్దాల కల, వేలాది కుటుంబాల ఆశల ప్రతిరూపం. ఈ ప్రాజెక్టు వెనుక స్థానిక ప్రజల త్యాగం, ఇంజనీర్ల అంకితభావం, ప్రభుత్వ నిబద్ధత, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు సంకల్పం ఉన్నాయి. అందుకే ప్రతి తెలుగు వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా ఈ ప్రాజెక్టును సందర్శించాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. నదుల అనుసంధానం, జల సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగంలో చంద్రబాబు నాయుడు దూరదృష్టి కారణంగానే ఆయనకు "ఆంధ్రప్రదేశ్ వాటర్ మ్యాన్",




"అపర భగీరథుడు" అనే గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్లు, స్థానిక ప్రజలు, ముంపు గ్రామాల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు.
ఈ పర్యటనలో పాల్గొన్న కార్యకర్తలు మాట్లాడుతూ, వెలిగొండ వంటి మహత్తర ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దృక్పథం ఎంత విస్తృతమైనదో అర్థమైందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చగలిగే ప్రాజెక్టుల వెనుక ఉన్న కృషి, సంకల్పాన్ని తెలుసుకునే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ పర్యటన తమలో మరింత ఉత్తేజాన్ని నింపిందని, పార్టీ బలోపేతం కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని తెలిపారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి**



**చింతూరు,సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :** పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని చింతూరు డిఎఫ్ ఓ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం చింతూరులో శ్రీ భాస్కర విద్యానికేతన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో డీఎఫ్ఓ పాల్గొని ప్రసంగించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉందని మట్టి గణపతి విగ్రహాలనే వినాయక చవితి పండుగకు ప్రతి ఒక్కరు వినియోగించాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలు వల్ల ఎటువంటి నష్టం ఉండదని, విద్యార్థులకు చిన్నప్పటి నుండే పర్యావరణం మీద అవగాహన కల్పించాలని కోరారు.ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ పండుగలు శాంతియుతంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని అన్నారు.శ్రీ భాస్కర విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరసాని వేణుగోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎకడమిక్ కోఆర్డినేటర్ త్రివీణ, ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులు రమేష్, గణేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం

**స్పార్క్ సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో 500 ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**







**భీమవరం ; సెప్టెంబర్ 13 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వినాయక చవితి పండుగలో మట్టి గణపతులను పూజించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బైపాస్ రోడ్డు మెంటేవారి తోటలో ఆదివారం స్పార్క్ సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో 500 ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మట్టి అందరికీ అందుబాటులో ఉంటుందని, ఇది సర్వజీవ సమనత్వానికి ప్రతీక అని, మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు కుతాడి ప్రశాంత్, సౌజన్య మాట్లాడుతూ మట్టి వినాయకుడు ముద్దు... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు వద్దు... అంటూ ఉచితంగా 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దేవరకొండ భారత్ మౌళి, సుంకర దాసు, తోట సురేష్, మెంటే మనోజ్, నాగబాబు, ముదుండి శ్రీనివాస్ రాజు, మురళీ, జూలూరి రోహిత్, అశోక్, దేవత మాణిక్యాలరావు, నాగసూరి మురళీ మోహన్, నక్క నరేంద్ర, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుకుందాం

**పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్**



**పాయకరావుపేట, సెప్టెంబరు 13 :** మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడుకుందామని పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ అన్నారు. మహీంద్ర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని 200 మట్టి వినాయక విగ్రహాలను, వినాయక వ్రత పుస్తకాలను ఆదివారం పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు రంగురంగుల విగ్రహాలు మాని, మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొంతిన అనిల్, కట్టా వీరబాబు, మేడిశెట్టి రామకృష్ణ నారాయణ( దివాణం), పెదిరెడ్డి శ్రీను, జగతా వీరబాబు, వామాల శ్రీను, గంటా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు పేటలో పిన్ని ప్రశాంత్ స్మారక విగ్రహం ఏర్పాటు .

**విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు .**

**గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రశాంత్ జ్ఞాపకాలు.**

**సౌమ్యుడిగా,మంచి విద్యావేత్తగా పేరు ప్రఖ్యాతులు.**

**తల్లాడ మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 13,**
తల్లాడ మండలం, నరసింహారావు పేట గ్రామంలో అకాల మరణం చెందిన యువ సాఫ్ట్వేర్ ఇంజనీర్ పిన్ని ప్రశాంత్ (28) స్మారకార్థం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తల్లాడ మాజీ ఎంపీపీ,మండల నాయకులు దొడ్డ శ్రీనివాసరావు ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. హైదరాబాద్లో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తూ, గ్రామానికి సేవలందించాలనే తపనతో ఉండే ప్రశాంత్,సరిగ్గా సంవత్సరం క్రితం చనిపోయిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురికి సహాయం అందజేసి,ఆయన పేరున పలు సేవా కార్యక్రమాలు ప్రశాంత్ తండ్రి పిన్ని శ్రీనివాస్ నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం నరసింహారావుపేట గ్రామంలో ప్రశాంత్ తల్లిదండ్రులు పిన్ని శ్రీను,రవి కుమారి కుటుంబ సభ్యులు ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు.విగ్రహావిష్కరణ అనంతరం దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రశాంత్ ఎంతో సౌమ్యుడని,అతని మరణం కుటుంబానికే కాకుండా,గ్రామానికి తీరని లోటని అన్నారు.ఆయన లేని లోటు నేటికీ గ్రామ యువకులలో వెలితిగా స్పష్టంగా



కనిపిస్తోందని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గోపాలపేట ఉప సర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ అన్నారుగూడెం బీసీ యువజన విభాగం నాయకులు గోన వేలాద్రి,ఆ పార్టీ నాయకులు గోపిశెట్టి నాగేశ్వరరావు ప్రశాంత్ తల్లిదండ్రులు శ్రీను,రవి కుమారి కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు, మరియు స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# స్వచ భారత్ లో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి: బిజెపి నాయకులు

**పెంటపాడు సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** నవభారత నిర్మాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా పెంటపాడు లో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్తులు కావాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ లో భాగంగా ఆదివారం ఊర చెరువు గట్టుపై గల పిచ్చి మొక్కలను తొలగించారు. బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు) మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తాము చేస్తున్న కృషికి పంచాయతీ కార్యదర్శి తోడ్పాటునివ్వాలని కోరారు. గ్రామంలో చెరువుగట్లు, రోడ్లకు ప్రక్కగా పిచ్చి మొక్కలు పెరిగాయని,డ్రైనేజీల పరిస్థితి అద్వానంగా ఉందని, దీనిపై పిడిఓ స్పందించి త్వరితగతిన వాటిని శుభ్రం చేయించాలని కోరారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిజెపి ఓబీసీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జామి ప్రవీణ్ కుమార్ భారతదేశాన్ని ప్రపంచ చిత్రపటంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. బ్రిక్స్ సమావేశాలు మన దేశంలో ప్రధానమంత్రి మోడీ చైర్మన్ గా జరగడం నాలుగవసారి కావడం విశేషం అన్నారు.ఆరోగ్యం, వ్యవసాయం, ఇంధన భద్రత, ఎమ్ ఎస్ ఎం ఇ, ఏఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రపంచ పాలనా సంస్థల సంస్కరణలు, క్లీన్ ఎనర్జీ, క్లైమేట్ యాక్షన్ వంటి పలు అంశాలపై మోడీ అధ్యక్షతన కీలక సమావేశం జరిగడం యావత్ భారతదేశానికే గర్వకారణం అన్నారు. ఏఎంసి డైరెక్టర్ నల్లమిల్లి గోపిరెడ్డి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మన ఆరోగ్యం



బాగుంటుందన్నారు. మన ఇంటిని శుభ్రపరచినట్లే గ్రామ శుభ్రతలో ప్రతి ఒక్కరూ పాల్గొనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకే ప్రమాదం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** మాదకద్రవ్యాల వినియోగం మానవ జాతికే కాదు, యువత భవిష్యత్తుకే పెను ప్రమాదకరమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.సీపీ మరియు పీఎంపీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల యూనిట్ అధ్యక్షుడు మునగాల జితేంద్ర ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ ఐలాండ్ వరకు సభ్యులు ప్లకార్డులు చేతపట్టి “డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం” అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మాదకద్రవ్యాలకు బానిసైతే ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని, కుటుంబ వ్యవస్థ



చిన్నాభిన్నమవుతుందని, ఆర్థికంగా చితికిపోయి నేరాల బాట పట్టే ప్రమాదం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.పట్టణ ఎస్సై బాదం శ్రీనివాస్ మాట్లాడుతూ, యువత నడవడికను తల్లిదండ్రులు గమనించాలని, డ్రగ్స్ వ్యతిరేక పోరాటానికి ప్రతి పౌరుడు బాధ్యతగా నిలవాలన్నారు.

జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో డ్రగ్స్ అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన సమాచారం ఇచ్చిన వారికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధుల నుంచి రూ.10 వేలు పారితోషికం అందిస్తున్నారని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా పట్టణ అధ్యక్షులు కర్రి రాజారావు,ఎల్ఎస్వీ నాగేశ్వరరావు, ఐ వి వి సుబ్బారావు,కొడిసి రమేష్, గుర్రాల దుర్గారావు, ఎస్.కె అజీజ్, షేక్ బాల బాలాజీ, ఎం గిరిధర్ సింగ్, ఎం రాజు, పి హరి, అసోసియేషన్ మరియు మానవత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహజసిద్ధ సౌందర్యాల ‘బొర్రా’కి పోటెత్తిన పర్యాటకులు.

**అనంతగిరి/అరకు,సెప్టెంబర్ 13 ( మీ వార్త )** విశాఖ మన్యం లోయలు ప్రకృతి ప్రేమికులతో కిటకిటలాడుతున్నాయి.వరుసగా మూడు రోజుల పాటు సెలవులు రావడంతో అరకు లోయలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి విపరీతంగా పెరిగింది.ముఖ్యంగా అనంతగిరి మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సహజసిద్ధ ‘బొర్రా గుహలు’ పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి.కాలంతో పనిలేకుండా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సున్నపురాతి ఆకృతులను, గుహల వింత సౌందర్యాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా నలుమూలల నుంచి తరలివచ్చిన జనసందోహంతో బొర్రా పరిసరాలు కోలాహలంగా మారాయి.?గత రెండు రోజులుగా బొర్రా గుహలకు పర్యాటకుల రాక భారీగా పెరిగిందని యూనిట్ మేనేజర్ గౌరీశంకర్ వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఒక్క రోజే సుమారు 2,500 మంది పర్యాటకులు గుహలను సందర్శించగా,రూ.1,90,000 మేర ఆదాయం సమకూరింది. ఇక ఆదివారం నాటికి ఈ తాకిడి



మరింత రెట్టింపైంది.ఆదివారం ఏకంగా 3,900 మంది సందర్శకులు రావడంతో ప్రవేశ రుసుముల ద్వారా సుమారు రూ.3,12,000 ఆదాయం లభించింది.?శీతాకాల పర్యాటక సీజన్ సమీపిస్తుండటంతో రానున్న రోజుల్లో సందర్శకుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో మన్యం అందాలను



ఆస్వాదించడానికి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని మేనేజర్ గౌరీశంకర్ తెలిపారు. గుహల ప్రాంగణాన్ని మరింత రమణీయంగా తీర్చిదిద్దుతూ,ప్రత్యేక కాంతులు,భద్రతా చర్యలతో సరికొత్త హంగులు దిద్దుతున్నామని ఆయన వివరించారు.

# డిజిటల్ కార్డు ఉన్న ప్రతి కార్యకర్త జగనన్న కుటుంబ సభ్యులే: వడ్డీ

కార్యకర్తలే పార్టీకి బలం.. జగనన్న ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** వైసీపీ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని డిజిటల్ కార్డు పొందుకున్న ప్రతి కార్యకర్త జగనన్న కుటుంబ సభ్యులే అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు.ఎల్.అగ్రహారంలోని కోట్ల ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన తాడేపల్లిగూడెం రూరల్ మండల విస్తృతస్థాయి సమీక్షలో ఆయన మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలకు తావులేకుండా పార్టీ అభ్యర్థులను బరిలో నిలపాలని, 2019-24 మధ్య జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వాలంటీర్ వ్యవస్థ సమయంలో కార్యకర్తలను పట్టించుకోలేదన్నది వాస్తవమేనన్నారు. మండలంలోని 34 గ్రామాల్లో గ్రామ



కమిటీలు, బూత్ ఏజెంట్లను ఏర్పాటు చేశామన్నారు.కార్యకర్తలకు అన్యాయం జరిగితే అండగా ఉండేందుకు లీగల్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామని, డిజిటల్ కార్డు ఉన్న ప్రతి కార్యకర్త జగన్ కుటుంబ సభ్యులేనని చెప్పారు. జగన్ 2.0 అంటే కార్యకర్తలకు అండగా నిలవడమేనని, తనది కార్యకర్తల వర్గమేనని అన్నారు.సూపర్ సిక్స్ హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి జగన్ ను మళ్లీ సీఎం చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# దముకు వారపు సంతలో గుంతల మయమైన రోడ్డు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన.

**అనంతగిరి,సెప్టెంబర్ 13 ( మీ వార్త )** అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ పరిధిలోని దముకు గ్రామంలో ప్రతి బుధవారం జరిగే వారపు సంత రోడ్డు పరిస్థితి అత్యంత అధ్వానంగా తయారైంది.చిన్నపాటి వర్షం పడినా రహదారిపై ఉన్న భారీ గుంతల్లో నీరు చేరి చెరువును తలపిస్తోంది.అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లెదుటే ఈ సమస్య కనిపిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.?ఈ రోడ్డు దుస్థితిపై ఆదివాసి పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు సోమేల స్వామి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.కొండిబ,వెంగడ,బొర్ర,అనంతగిరి సహా సుమారు 7 నుంచి 8 పంచాయతీల ప్రజలకు, రైతులకు,వ్యాపారులకు దముకు సంత ప్రధాన కేంద్రంగా ఉంది.అయితే,రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో సంతకు వచ్చే రైతులు,వ్యాపారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గుంతల వల్ల కనీసం ద్విచక్ర వాహనాలు,ఆటోలు కూడా వెళ్లే పరిస్థితి





లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.?సంతకు కూతవేటు దూరంలోనే గ్రామ సచివాలయం ఉన్నప్పటికీ,అక్కడ పనిచేసే సిబ్బందికి గానీ,అధికారులకు గానీ ప్రజల కష్టాలు పట్టకపోవడం శోచనీయం.నిత్యం చూస్తూ కూడా సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు,మండల సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి,గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజాసమస్యను తీర్చాలని సోమేల స్వామి డిమాండ్ చేశారు.

# ఈవి ఛార్జింగ్ పాయింట్లతో వాహనదారులకు భరోసా

ఎంకే ఈవి హబ్ ఛార్జింగ్ స్టేషన్, కార్ వాష్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు







**భీమవరం ; సెప్టెంబర్ 13 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** ఈవి ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు చేయడమంటే వాహనదారులకు భరోసా కల్పించినట్లేనని, ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రావడం వల్ల లాంగ్ డ్రైవ్స్ కు వెళ్లే వారికి ఛార్జింగ్ అయిపోతుందనే భయం తప్పుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. భీమవరం - ఉండి రోడ్డులో ఎంకే ఈవి హబ్ ఛార్జింగ్ స్టేషన్, కార్ వాష్ ను ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రారంభించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతోందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నాయన్నారు. మన ప్రాంతంలో ఈవి చార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముచర్ల వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ ఈవి చార్జింగ్ స్టేషన్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, 35 నిమిషాల్లోనే పూర్తి ఛార్జింగ్ అవుతుందన్నారు.

# పోలవరం నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన...

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 13** పోలవరం మండల, నియోజకవర్గ ప్రజలకు, అధికారులు, నాయకులకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె కోరారు.

# పోలవరం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం డిఎస్పీ కె జయ కృష్ణ....

పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించలి



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 13** పోలవరం మండలం ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున పోలవరం డిఎస్పీ కె జయ కృష్ణ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య పండగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి విజయం చేకూర్చాలని డిఎస్పీ కె జయ కృష్ణ అన్నారు. ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మత సామరస్యం కోనసాగించాలని ఆయన సూచించారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి ఆ విఘ్నేశ్వరుడు క్షేమ, ధైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు ప్రసాదించాలని చేపట్టిన పనుల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరగాలని డిఎస్పీ ఆకాంక్షించారు. సెప్టెంబర్ 14 వ తేదీన జరుపుకొనే వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్లు/మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ వారు, పోలీసు వారి సూచనలు తప్పనిసరి పాటించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎవరికి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా పండుగ నిర్వహించుకోవాలని డిఎస్పీ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడినే పూజిద్దాం: గొర్రెల శ్రీధర్




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో 14వ వార్డు, 17వ వార్డు, 18వ వార్డు, 19వ వార్డు మరియు మెయిన్ రోడ్ ప్రాంతాలలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు, వినాయక చవితి వ్రత సంకల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో విఘ్నాలు లేకుండా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని, అందరూ మట్టి వినాయకుడినే పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కూటమి నాయకులు, గొర్రెల శ్రీధర్ మిత్ర బృందం, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

## యువతను చైతన్యవంతంగా మార్చడంలో ఎన్.ఎస్.ఎస్ కీలక పాత్ర

జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం: సెప్టెంబర్ 13: మీ వార్త ప్రతినిధి:** యువతను చైతన్యవంతం గా మార్చే ప్రయత్నంలో ఎన్ఎస్ఎస్ సహాయపడుతుందని, ప్రతి సామాజిక కార్యక్రమానికీ ఎన్ఎస్ఎస్ చైతన్యవంతులుగా మారుస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల అధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు, విజ్ఞానంతోపాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో జాతీయ సేవా పథకాన్ని (ఎన్ఎస్ఎస్) ప్రారంభించారని అన్నారు. జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను వారంరోజులపాటు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లాస్థాయిలో జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, పరిసరాల పరిశుభ్రత అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామని అన్నారు. 24న జరిగే ముగింపు కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారులను సత్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు చెల్లబోయిన రంగారావు, పి అనిల్ దేవ్, ఎస్ రామయ్య, అమూల్య రావు, బొమ్మదేవర ప్రభాకర్, మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాలకు అంకితమైన గురువుకు అరుదైన గౌరవం

చింతల కొండయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 13 (మీ వార్త ప్రతినిధి)** తెలుగు భాష పై మమకారంతో విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా బోధనను అంకితభావంతో నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న తెలుగు ఉపాధ్యాయుడు చింతల కొండయ్యకు ప్రతిష్టాత్మక ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026 దక్కింది.గుంటూరులో టీచర్స్ హబ్ ఇండియా, సలాం నమస్తే సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన గ్లోబల్ ఐకానిక్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్నారు.చినతాడేపల్లి చైతన్య పాఠశాలలో 2012 నుంచి తెలుగు టీచర్ గా సేవలందిస్తున్న కొండయ్యను 14 రాష్ట్రాల నుంచి వచ్చిన 5 వేల దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన 100 మందిలో ఒకరిగా ఎంపిక చేశారు.గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న కొండయ్యను పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు అభినందించారు. కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మార్గ నిర్దేశం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మరింత అంకితభావంతో విద్యార్థులకు సేవలు అందించేందుకు ఈ పురస్కారం తనలో ఎంతో ప్రోత్సాహాన్ని నింపిందన్నారు.

## మట్టి వినాయకుడినే పూజిద్దాం.

పర్యావరణాన్ని కాపాడుదాం.

అనంతగిరిలో 'గిరి బాల నేస్తం' ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ.







**అనంతగిరి,సెప్టెంబర్ 13 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కాశిపట్నం పంచాయతీ మండపర్తి గ్రామంలో గిరి బాల నేస్తం క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్ ఆధ్వర్యంలో "మట్టి వినాయకుని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో విద్యార్థులు ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.?ప్లాస్టర్ ఆఫ్ పారిస్,రసాయన రంగులతో చేసే విగ్రహాల వల్ల నీరు,పంట పొలాలు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని,అందుకే చిన్నతనం నుంచే పిల్లల్లో పర్యావరణ స్పృహ పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వహకులు తెలిపారు.విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో గ్రామంలో ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్ టీచర్ అశ్విని,గిరిజన సంఘం నాయకులు దేముడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం

స్పార్క్ సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో 500 ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం: సెప్టెంబర్: 13: మీ వార్త ప్రతినిధి:** పర్యావరణాన్ని కాపాడుకోవడానికి వినాయక చవితి పండుగలో మట్టి గణపతులను పూజించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బైపాస్ రోడ్డు మెంటేవారి తోటలో ఆదివారం స్పార్క్ సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో 500 ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మట్టి అందరికీ అందుబాటులో ఉంటుందని, ఇది సర్వజీవ సమనత్వానికి ప్రతీక అని, మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు కుతాడి ప్రశాంత్, సౌజన్య మాట్లాడుతూ మట్టి వినాయకుడు ముద్దు... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు వద్దు... అంటూ ఉచితంగా 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దేవరకొండ భారత్ మౌళి, సుంకర దాసు, తోట సురేష్, మెంటే మనోజ్, నాగబాబు, ముదుండి శ్రీనివాస్ రాజు, మురళీ, జూలూరి రోహిత్, అశోక్, దేవత మాణిక్యాలరావు, నాగసూరి మురళీ మోహన్, నక్క నరేంద్ర, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈవి ఛార్జింగ్ పాయింట్లతో వాహనదారులకు భరోసా

ఎంకే ఈవి హబ్ ఛార్జింగ్ స్టేషన్, కార్ వాష్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు





**భీమవరం: సెప్టెంబర్ 13: మీ వార్త ప్రతినిధి:** ఈవి ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు చేయడమంటే వాహనదారులకు భరోసా కల్పించినట్లేనని, ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రావడం వల్ల లాంగ్ డ్రైవ్స్ కు వెళ్లే వారికి ఛార్జింగ్ అయిపోతుందనే భయం తప్పుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. భీమవరం - ఉండి రోడ్డులో ఎంకే ఈవి హబ్ ఛార్జింగ్ స్టేషన్, కార్ వాష్ ను ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రారంభించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతోందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నాయన్నారు. మన ప్రాంతంలో ఈవి చార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ముచర్ల వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ ఈవి చార్జింగ్ స్టేషన్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, 35 నిమిషాల్లోనే పూర్తి ఛార్జింగ్ అవుతుందన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను సెప్టెంబర్ 13(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ,ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## చించినాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ చేసిన మంత్రి నిమ్మల






**మీ వార్తా జిల్లా ప్రతినిధి.పాలకొల్లు** నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన.చించినాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల. విశాఖపట్నం దేవి ఫిషరీస్ వారి సిఎస్ఆర్ నిధులతో సైకిళ్లు పంపిణీ. కుటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తుంది.కూటమి ప్రభుత్వ రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక పోతున్నారు.గొడ్డలి పార్టీ నాయకులకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. ఎన్నికల పేరుతో గొడ్డలి పార్టీ నాయకులు మీ ఇంటికి వస్తే ఎందుకు అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకున్నారంటూ నిలదీయండి. గత ఐదేళ్లు ధ్వంసం, విధ్వంసం తప్ప అభివృద్ధి, సంక్షేమం కనిపించలేదు. పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని పనిచేయని గొడ్డలి పార్టీ ప్రభుత్వాన్ని బేరీజు వేసుకొని ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.

## మోస్తరు వర్షాలతో పంట పొలాలకు తేమ.

రైతులకు ఊరట.





**అనంతగిరి,సెప్టెంబర్ 13 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలతో పంట పొలాలకు తేమ రైతులకు ఊరట లభించింది.ఎల్ నినో కారణంగా సముద్రపు ఉష్ణోగ్రత మరింత బలపడి నైరుతి రుతుపవనాలు మందగించి వర్షపాతం తగ్గడంతో వర్ష భావ పరిస్థితుల వల్ల ఎండ తీవ్రతతో ఎండిపోయిన చోళ్ళు.సామా.జొన్న.వరి పంట రైతులు వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో రెండు రోజులుగా తేలికపాటి కురుస్తున్న వర్షాలతో ఎండిపోతున్న పంట పొలాలకు ఈ తేలికపాటి వర్షం కొంత ఉపశమనం కలిగించింది.పొలాల్లో తేమ పెరగడంతో పాటు పొలాలకు నీరు ఊరడంతో పంట పొలాలు పచ్చగా కళకళలాడుతున్నాయని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పంట పొలాలకు నీరందడంతో వరి నాట్లు సమయంలో రైతులు పెట్టిన పెట్టుబడి కాస్త చేతికందే అవకాశం ఉండవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పంటకు తేమ రైతులకు ఊరట లభించడంతో రానున్న మరికొన్ని రోజులు అక్టోబర్ నవంబర్ నెలలో ఇదే విధంగా వర్షాలు కురిస్తే పంట రైతుల చేతికి అందితే మరింత ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాయల రాము చేతుల మీదగా గృహప్రవేశం



**తల్లాడ మీ వార్త ప్రతినిధి. 13.9.2026** ఈరోజు ఎస్.కె పాషా గృహప్రవేశం చేయడానికి ముఖ్య అతిథిగా దీూా ఇంచార్జ్ రాయల రాము రావడం జరిగింది పాషాకి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగింది వారు వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి దీూా ఇంచార్జ్ రాయల రాము తుమ్మలపల్లి రమేష్ ంని లాలా రాయల రాము యూత్ పాల్గొనడం జరిగింది

## మల్లవోలు పిఎసిఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ నందు నూతనంగా సిమెంట్ సేల్స్ ప్రారంభం



**గూడూరు సెప్టెంబర్ 13(మీ వార్త ప్రతినిధి)**మల్లవోలు పిఎసిఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ నందు నూతనంగా సిమెంట్ అమ్మకములు ప్రారంభించబడినవి ఈ కార్యక్రమమునకు సంఘ చైర్పర్సన్ శ్రీ ముద్దునేని వెంకటేశ్వరరావు పర్సన్స్ శ్రీ పూల నాగరాజు కంచర్ల అబ్రహం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది

## వినాయక చవితి పండుగ రోజు మట్టి విగ్రహాలు ను మాత్రమే పూజించాలి.

విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.గౌరీ ప్రసాద్



**పెడన సెప్టెంబర్ 13(మీ వార్త ప్రతినిధి)** మట్టి విగ్రహాలనే వాడండి వినాయక చవితి పండుగ రోజు మట్టి విగ్రహాలు ను మాత్రమే పూజించాలని,రసాయనాలతో,ఇతర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలవల్ల వాటిని నిమజ్జనం చేసినప్పుడు నీరు కలుషితం జరిగి ప్రజలు వ్యాధుల కు గురి అయ్యే అవకాశముందని స్థానిక విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.గౌరీ ప్రసాద్ తెలిపారు.పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సుమారు 100 మట్టి విగ్రహాలను తల్లితండ్రులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు వినాయకుని చిత్రపటం పై చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలు కే.దీప్తిన్స్, ఎస్.సురేంద్ర, డి.రామ్ లకు ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులు అంద చేశారు.

## పింఛన్ దరఖాస్తు గడువు పెంచాలి.




**అనంతగిరి,సెప్టెంబర్ 13 ( మీ వార్త )** వరుస సెలవులు,సర్వర్ సమస్యలు మరియు ధృవపత్రాలలో తప్పుల కారణంగా పింఛన్ దరఖాస్తుదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,దరఖాస్తు గడువును పెంచాలని వైస్సార్సీపీ అనంతగిరి మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవైపు వరుస సెలవులు రావడం,మరోవైపు సచివాలయాల్లో సర్వర్లు మొరాయించడం వల్ల దరఖాస్తు ప్రక్రియ మందగించిందని ఆయన తెలిపారు.అలాగే, కుల ధృవపత్రాలలో కులం,తండ్రి పేర్లలో దొర్లుతున్న తప్పుల సవరణకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వాస్తవిక ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేలా ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్ దరఖాస్తుల గడువును పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొయ్యలగూడెం ప్రాంత అభివృద్ధిపై కోసమే నా ప్రయత్నం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్

నేవీ డిపో కావాలంటూ ఎంపీ ను కలిసిన రైతులు.

. 90 శాతం రైతులు అనుకూలంగా ఉన్నారని ఎంపీ కి తెలిపిన రైతు నేతలు.

. సీఎం చంద్రబాబుతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్న ఎంపీ.





**ఏలూరు, సెప్టెంబర్ 13:** ఆదివారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను కొయ్యలగూడెం గ్రామ రైతులు, నేతలు కలిశారు. 90 శాతం రైతులు అనుకూలంగా ఉన్నప్పటికీ భూములు లేకపోయినా ఆందోళనలు చేస్తున్న కొద్ది మంది వలన తమ ప్రాంతం అభివృద్ధికి ఆటంకం ఏర్పడటం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నేవీ డిపో ఎట్టి పరిస్థితుల్లోనూ కొయ్యలగూడెంలోనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రైతులు ఎంపీకి విజ్ఞప్తి చేశారు.
రైతుల విజ్ఞప్తులపై స్పందించిన ఎంపీ.. గత ఎన్నికల్లో కొయ్యలగూడెం ప్రాంత ప్రజలు తనకు పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేవీ ఆయుధ డిపో వస్తే కొయ్యలగూడెం ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందనీ, వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయనే ఉద్దేశంతో నేవీ డిపో ప్రాజెక్టు తీసుకువచ్చేందుకు తాను కృషి చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లతో మాట్లాడి నేవీ డిపో కల సాకారమయ్యేట్లు చూస్తానని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు స్పష్టం చేశారు. దీనితో పాటు గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు హోం మంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఇవే కాకుండా గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటికలు వంటి అన్ని సౌకర్యాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎంపీ స్పందన పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకత్వంలో తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.
ఎంపీ ను కలిసిన వారిలో కొయ్యలగూడెంకు చెందిన రైతులతో పాటు కూటమి పార్టీల నేతలు బొల్లిన నిర్మల కిశోర్, కారం భీమరాజు,చిటికన బాల గంగాధర్ తిలక్, కొల్లూరి రవి, బొమ్మ దుర్గ బాబు, గొల్లిశెట్టి శ్రీను, మద్దు మోహన్, జ్యేష్ట రామకృష్ణ, మల్లి శెట్టి రాంబాబు, చిరువూరి శ్రీను, గద్దె రాము, చెప్పుల అశోక్ కుమార్,చెరుకూరి గోపాలరావు, దుగ్గిరాల బోస్, గ్రామ రైతులు ఉన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుంది --గంటి హరీష్ ,గొల్లపల్లి అమూల్య



**రాజోలు సెప్టెంబర్ 13( మీ వార్త విలేఖరి రవి).**
గంటి హరీష్ బాలయోగి రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా నియోజకవర్గ గొల్లపల్లి అమూల్య గారి ఆహ్వానం మేరకు ఈరోజు పార్టీ శ్రేణులతో "చిట్ చాట్" గా మాట్లాడేందుకు శివకోటి గ్రామం లోని పార్టీ కార్యాలయానికి విచ్చేసారు. మొదటిగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ మనం పార్టీ ఆఫీసు ఏర్పాటు చేసుకుని ప్రారంభించుకున్న సందర్భంలో ఎంపీ గారు అందుబాటులో లేని కారణంగా ఆ రోజు హాజరు కాలేకపోయారని మరలా ఎప్పుడైనా తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారని దాని ప్రకారం ఈరోజు పార్టీ ఆఫీసుకు రావడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కరుడుగట్టిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే సొంతమని పార్టీ ఆదేశాల ప్రకారం ఏ కార్యక్రమం నిర్వహించమన్నా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతతో అంకితభావంతో చేస్తారని ఆమె అభినందించారు. గతంలో సర్, ఇప్పుడు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని100% పూర్తి చేయడాన్ని ఆమె గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలన్నీ నన్ను ఉత్తేజపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలకు కానీ ఇన్చార్జ్ లకు కానీ వారిపై కొన్ని బాధ్యతలు ఉంటాయని నియోజకవర్గంలో ఉన్న సమస్యలను నిరంతరం చర్చించుకుంటూ వాటి పరిష్కార దిశగా మనం పయణించాలని, రాజోలు నియోజకవర్గం నుండి ఎటువంటి సమస్యలు తల ఎత్తడం లేదని దానికి కారణం అందరినీ సమన్వయం చేసుకుంటూ నడుస్తున్న అమూల్య కారణమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలైనా కూటమి కార్యక్రమాలైనా స్థానిక శాసనసభ్యుల వారితో సంప్రదిస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు సాయిబాబా రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు లకే శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి ఆడ బాల రమాదేవి శేషారావు, స్థానిక గ్రామ శాఖ కడలి ఏడుకొండలు, అడబాల సాయిబాబు, గోనీపాటి రాజు, ఉండ్రు రామకృష్ణ , పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు,మొదలైన వారు పాల్గొన్నారు

# పోలవరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు:

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** పోలవరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద భక్తులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. . ముఖ్యంగా మండపాల వద్ద భద్రతా చర్యలు చేపడుతూ, పోలీసు శాఖ అధికారులు సూచించే నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు. వినాయకుని నిమజ్జనం సమయంలో కూడా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి, పోలీసు మరియు అధికారుల సూచనలకు సహకరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విజ్ఞప్తి చేశారు. "వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను. అందరూ భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలి" అని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు..



# కులం పేరుతో దూషణ.. బెదిరింపులపై చర్యలు తీసుకోవాలి!

దళిత యువకుడిపై వివక్షకు పాల్పడినట్లు ఆరోపణలు

వైరల్ ఆడియోపై సమగ్ర విచారణ జరిపి, నిజమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలి

యర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసి అధ్యక్షులు "సింగా ప్రసాద్" డిమాండ్

దోర్నాల : సెప్టెంబర్ 14(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి) కులం పేరుతో దళిత యువకుడిని ఫోన్‌లో దూషిస్తూ తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై పోలీసులు తక్షణమే స్పందించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు సంబంధిత క్రిమినల్ చట్టాల కింద కేసులు నమోదు చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసి అధ్యక్షులు సింగా ప్రసాద్ డిమాండ్ చేశారు. దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామంలో చోటుచేసుకున్నట్లు చెబుతున్న ఈ ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.

**కులం పేరుతో దూషణ.. చట్టాన్ని ఉల్లంఘించే ధైర్యమా?**

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓ దళిత యువకుడిని ఫోన్‌లో కులం పేరుతో దూషిస్తూ, బెదిరించినట్లు పేర్కొంటున్న ఆడియో ప్రస్తుతం వైరల్ అవుతోందని సింగా ప్రసాద్ తెలిపారు. ఒక వ్యక్తి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకరంగా మాట్లాడటం, బెదిరింపులకు పాల్పడటం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమన్నారు.

**వైరల్ ఆడియోపై పోలీసుల తక్షణ స్పందన అవసరం**

ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని దోర్నాల ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లినట్లు జేఏసి అధ్యక్షులు తెలిపారు. వైరల్ ఆడియోను పరిశీలించి, అందులోని గొంతులు, వ్యక్తుల వివరాలు, ఘటనకు సంబంధించిన పూర్తి నేపథ్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు వాస్తవమని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అధికార అండ ఉందనే ధీమాతో కులవివక్షకు పాల్పడితే సహించం**

తమకు రాజకీయ లేదా అధికార అండ ఉందనే ధీమాతో కొందరు వ్యక్తులు పోలీసు వ్యవస్థను, చట్టాన్ని లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని సింగా ప్రసాద్ పేర్కొన్నారు. అధికారం ఎవరి చేతిలో ఉన్నా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు.

**రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని కాపాడాలి**

ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని ఆయన గుర్తుచేశారు. కులం ఆధారంగా వ్యక్తులను అవమానించడం, బెదిరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై అధికారులు మౌనం వహించకుండా బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

**తప్పు నిర్ధారణ అయితే కఠిన చట్టపరమైన చర్యలు**

వైరల్ ఆడియోలోని అంశాలపై విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర క్రిమినల్ నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని సింగా ప్రసాద్ డిమాండ్ చేశారు. చట్టపరమైన ప్రక్రియను అనుసరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఇకపై కుల అహంకార ఘటనలకు తావివ్వొద్దు**




యర్రగొండపాలెం నియోజకవర్గంలో కులవివక్ష, కుల అహంకారానికి సంబంధించిన ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కులం పేరుతో ఎవరినైనా అవమానించినా, బెదిరించినా చట్టపరంగా చర్యలు తప్పవనే సందేశం వెళ్లేలా అధికారులు వ్యవహరించాలన్నారు.

**దళితుల ఓట్లను విస్మరిస్తే రాజకీయంగా మూల్యం తప్పదు**

ప్రజాస్వామ్యంలో దళిత, బలహీన వర్గాల ఓట్లు కీలకమని సింగా ప్రసాద్ అన్నారు. దళితుల మద్దతు, ఓట్లు లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా అధికారంలోకి రావడం సాధ్యం కాదని గుర్తుచేశారు. దళితుల గౌరవం, హక్కులను కాపాడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు.
ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ జేఏసి అధ్యక్షులు సింగా ప్రసాద్ డిమాండ్ చేశారు.

# వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు"

విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరికి క్షేమం, ధైర్యం, ఆయురారోగ్యం, సంపదలు ప్రసాదించాలని ఆకాక్షించిన జిల్లా ఎస్పీ గారు



ఒంగోలు : సెప్టెంబర్ 14
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)** సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విఘ్నేశ్వరుడు, గణనాథుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సకల శుభాలు కలగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధితో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ జారీ చేసిన భద్రతా సూచనలు,నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అలాగే నిమజ్జన కార్యక్రమాలను కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ సూచనల మేరకు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ మరోసారి ప్రజలను కోరారు.

# పర్యావరణహిత వినాయక చవితికి మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి: ఆర్డీవో ఏ కుమార్



**తిరువూరు సెప్టెంబర్ 13 (మీ వార్తా ప్రతినిధి)** తిరువూరులో ఘనంగా మట్టి వినాయక విగ్రహాలు ఉచిత పంపిణీ పట్టణ ప్రముఖులు కుందా వెంకటేశ్వరరావు (జియో పెట్రోల్ బంక్) ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో ఏ. కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. పర్యావరణహిత వినాయక చవితికి ప్రజలు సహకరించాలి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆర్డీవో ఏ. కుమార్ కోరారు.
అంతేకాక పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు దూరంగా ఉండాలని నీటి కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిదేనని పండుగలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్డీవో ఏ కుమార్ ని శాలువాక సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి చంద్రమౌళి, పట్టణ ప్రముఖులు కంచర్ల ముత్య ప్రసాద్, హీరో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి రావు, నాళ్ళ సాయి ప్రసాద్, జె వెంకట రమణయ్య, సంక రవిప్రసాద్, కొల్లిపర సుబ్బారావు, గుండా రంగారావు, జ్వాల నరసింహారావు డి. వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నవ్యకు ఉచిత వైద్యం -- మానవత్వంతో స్పందించిన దాకారపు కృష్ణ



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 13 ( మీ వార్త ప్రతినిధి ):** మెదడు వాపు వ్యాధితో బాధపడుతున్న గిరిజన బిడ్డ... వైద్యం చేయించేందుకు డబ్బులు లేక ఆ కుటుంబం పరిస్థితి ని తెలుసుకున్న దాకారపు కృష్ణ మానవత్వంతో స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. పోలవరం మండలం కురుటూరు గ్రామానికి చెందిన పాములేటి రామిరెడ్డి -- పాములేటి స్రవంతి దంపతుల మూడేళ్ల కుమార్తె పాములేటి నవ్య మెదడు వాపు వ్యాధితో బాధపడుతోంది. పాపకు వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు దాకారపు కృష్ణ కలిసి తమ పరిస్థితిని వివరించి సహాయం కోరారు. వెంటనే అయన స్పందించి చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు త్రినేత్ర హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేంద్ర స్వయంగా సంప్రదించి, నవ్యకు ఉచితంగా వైద్యం అందేలా చొరవ తీసుకున్నారు. చిన్నారి నవ్య చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి, వారి పరిస్థితిని తెలుసుకుంటున్న సమయంలో, ఆసుపత్రిలో ఉండేందుకు, కనీసం భోజనం చేసేందుకు కూడా డబ్బులు లేక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో వైద్య సహాయం అందించడంతో పాటు, కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు.
ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లాడుతూ, "ఆర్థిక పరిస్థితి కారణంగా చిన్నారి వైద్యం ఆగిపోకూడదు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత. మనకు చేతనైన సహాయం చేయడం ద్వారా ఒక కుటుంబానికి ధైర్యం ఇవ్వగలిగితే అంతకంటే సంతృప్తి మరొకటి లేదఅఱ" అని అన్నారు. అవసరమైతే సంబంధిత ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఎల్ ఓ సి ద్వారా వైద్యం అందిస్తామని, చిన్నారి నవ్య త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని దాకారపు కృష్ణ ఆకాంక్షించారు. చిన్నారి నవ్యకు ఉచిత వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన త్రినేత్ర హాస్పిటల్ డాక్టర్ నాగేంద్ర కు దాకారపు కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# నిర్వాసితుల సమస్యలు పార్లమెంటులో ప్రస్తావిస్తా

**అరకు ఎంపీ గుమ్మ తనూజారాణి**

**చింతూరు,సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :** డివిజన్లోని నాలుగు మండలాల్లో పోలవరం నిర్వాసితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రాబోయే శీతాకాలం సమావేశాల్లో వాటిని పార్లమెంటులో ప్రస్తావించి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తానని అరకు ఎంపీ గుమ్మ తనూజారాణి భరోసానిచ్చారు.మాజీ ఎమ్మెల్యే,వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ నాగులపల్లి ధనలక్ష్మితో కలసి ఆమె చింతూరు మండలం కుమ్మూరులో పోలవరం నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే రెండ్రోజుల పాటు ఎటపాక,కూనవరం, వీఆరప్పురం,చింతూరు మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు.భూములు, గృహాలు,ఆర్అండ్ఆర్. పరిహారం విషయంలో నిర్వాసితులకు తగిన రీతిలో న్యాయం జరగలేదని ఆమె పేర్కొన్నారు. కాంటూరు లెక్కల మాటున కూటమి ప్రభుత్వం ముంపు గ్రామాలను పట్టించు కోవడంలేదని,దీంతో వరదల సమయంలో గిరిజనులు అనేక కష్టాలు పడుతున్నారని ఆమె విమర్శించారు. 45.75 కాంటూరులో వున్న ఎన్నో గ్రామాలు చిన్నపాటి వరదలకే ముంపుకు గురవుతున్నాయని,వాటిని 41.25 కాంటూరులో కలపాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నా కూటమి ప్రభుత్వంలో చలనంలేదని ఆమె విమర్శించారు.18 ఏళ్లు నిండిన చాలామందిని పరిహారం జాబితాలో చేర్చలేదని దీనివలన అనేకమంది యువతకు అన్యాయం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. కటాఫ్ తేదీతో సంబంధంలేకుండా



గ్రామాలు ఖాళీచేసే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఆర్ఎండ్ఆర్ పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసారు.నిర్వాసితుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంతో పాటు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీనిచ్చారు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ 2022లో వచ్చిన వరదలకు ఈ ప్రాంత వాసులు పడిన కష్టాలను కళ్లారా చూసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యతా క్రమంలో 32 గ్రామాలను ముంపులో చేర్చడం జరిగిందని. ప్రస్తుతం వారందరికీ పరిహారం అందుతుంటే కూటమి నాయకులు దానిని తమ గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శిచారు.కేంద్రంలో వేరేపార్టీ అధికారంలో వున్నా వైఎస్ జగన్ తన ప్రభావంతో 32 గ్రామాలను ముంపులో చేర్చడం జరిగిందని, ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలోనే వున్న గడిచిన రెండున్నరేళ్లలో ఒక్క గ్రామాన్ని కూడా ముంపులో చేర్చలేకపోయారని ఆమె ఎద్దేవా చేసారు. నిర్వాసితులు కోరుకున్నచోట పునరావాసం కల్పించకుండా,అర్హులకు పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆమె



విమర్శించారు.కొందరు పోలవరం అధికారులు పరిహారం విషయంలో అర్హులకు అన్యాయం చేస్తూ అనర్హులకు పరిహారం ఇస్తున్నట్లు తెలిసిందని, మా పార్టీ అధికారంలోకి వచ్చాక అలాంటి అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని ధనలక్ష్మి హెచ్చరించారు. కూటమి నాయకుల కల్లబొల్లి మాటలను వైఎస్సార్సీపీ శ్రేణులు ఎవరూ నమ్మవద్దని, గడచిన రెండున్నరేళ్ల కాలంలో వారు ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె విమర్శించారు. విలువిద్యలో బంగారు పతకం సాధించిన స్థానిక కుమ్మూరు యువకుడు అణిగి దుర్గయ్యకు అర్హత వున్నా డీఎస్సీలో టీచర్ పోస్టు రాలేదని,అసర్హులకు మాత్రం కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో వుద్యోగాలు కట్టబెట్టిందని ఆమె ఆరోపించారు.అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన పోలవరం నిర్వాసితుల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చుడి మురళి ఎంపీపీ సవలం అమల వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్ లో ఆప్షన్ మెంబర్ ఎండీ జిక్రియా పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి నాయకులు కోట్ల కృష్ణ కురసం నాగేశ్వరరావు రాంప్రసాద్, మురళి మాజీ సర్పంచ్లు ముచ్చిక నాగార్జున కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు

# వైద్యుల నిర్లక్ష్యం, మూఢనమ్మకాల నడుమ పసికందు బలి..

**ఏజెన్సీలో వరుసగా పసికందుల మరణాలు జరుగుతున్న అధికారుల చర్యలు శూన్యం..**

**చింతూరు, సెప్టెంబర్ 13 మీ వార్త ప్రతినిధి :** పోలవరం జిల్లా చింతూరు మండలం లచ్చిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన కొవ్వసి ఉంగయ్య ఐతమ్మ దంపతుల రెండు నెలల పసికందు మృతి చెందిన ఘటనలో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. ప్రభుత్వ వైద్యుల ప్రాథమిక నిర్లక్ష్యంతో మొదలైన ఈ విషాదం ఆపై ప్రైవేట్ చికిత్సలు మూఢనమ్మకాల చుట్టూ తిరిగి చివరకు పసిగుడ్డు ప్రాణాలను బలితీసుకుంది.

**నిర్లక్ష్యం చేసిన పీహెచ్సీ.. తప్పుదోవ పట్టిన వైద్యం :** బాబుకు ఫిట్స్ (ఫీడ్స్) రావడంతో తల్లిదండ్రులు మొదట ఏడుగ్రాళ్లపల్లి పీహెచ్సీకి పరుగెత్తారు. అయితే అక్కడి సిబ్బంది బాబు బాగున్నాడని నిర్లక్ష్యంగా ఇంటికి పంపించివేశారు.ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే బాబుకు మరోసారి తీవ్రంగా ఫిట్స్ వచ్చాయి.దీంతో కంగారుపడిన తల్లిదండ్రులు వెంటనే చింతూరులోని ఒక ఆర్ఎంపీ వైద్యుని వద్దకు పరుగులు తీశారు.చింతూరు ఆర్ఎంపి వైద్యులు చేసి మందులు ఇచ్చి ఇంటికి పంపించి వేశారు ఆయన ఫిట్స్ తగ్గలేదు.

**మూఢనమ్మకాల వైపు అడుగులు.. చివరికి విషాదం**

ఆధునిక వైద్యం సకాలంలో అందకపోవడం, ఆర్ఎంపీ వద్ద కూడా ఫలితం లేకపోవడంతో నిస్సహాయులైన తల్లిదండ్రులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు మొగ్గ చూపారు. బాబు ప్రాణాలను కాపాడుకునేందుకు పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని ఒక 'వడ్డే' నాటు వైద్యుడు మంత్రగాడు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజలు,నాటు వైద్యం చేయించి తిరిగి ఇంటికి తీసుకువచ్చారు. అయితే, అప్పటికే పరిస్థితి పూర్తిగా విషమించడంతో ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఆ రెండు నెలల పసికందు ప్రాణాలు విడిచాడు.తొలి విడతలోనే ఏడుగ్రాళ్లపల్లి పీహెచ్సీ వైద్యులు బాబుకు సరైన అత్యవసర వైద్యం అందించి,మెరుగైన ఆసుపత్రికి రిఫర్



చేసి ఉంటే ఈ రోజు ఒక ప్రాణం నిలిచేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం, ఆపై ఆర్ఎంపీల చుట్టూ, ఛత్తీస్‌గఢ్ వడ్డేల చుట్టూ తిరగాల్సి రావడం వల్లే బాబు సకాలంలో సరైన వైద్యం అందక మృతి చెందాడని స్పష్టమవుతోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

# వాస్తవాలు తెలుసుకున్న తర్వాతే స్పందించాలి

# జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు"

ఒంగోలు : సెప్టెంబర్ 14
**(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
ఏదైనా సంఘటన జరిగినప్పుడు, దానికి సంబంధించిన అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే తదుపరి సంఘటనలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలా కాకుండా పూర్తి వివరాలు తెలుసుకోకుండా వ్యవహరించడం వల్ల అనవసర సమస్యలు, గందరగోళం తలెత్తే అవకాశం ఉందని, తద్వారా ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టబడే అవకాశం ఉంటుందని అన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ నెల 10వ తేదీన మౌలాబి అనే మహిళ ఆత్మహత్య యత్నం చేసుకుని హైదరాబాద్‌లో మృతి చెందిన దురదృష్టకర సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నెల 14వ తేదీన సింగరాయకొండ చైతన్య నవోదయ పాఠశాలలో తౌషిక్ అనే 11 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై అప్పటి నుంచి పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఈ క్రమంలో అనేక మందిని విచారించి, వివిధ కోణాల్లో పరిశీలిస్తూ, పారదర్శకంగా మరియు పూర్తి జవాబుదారీతనంతో ప్రతి అంశంపై సమగ్ర వివరాలను సేకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పారదర్శకంగా, పూర్తి జవాబుదారీతనంతో ప్రతి అడుగులోనూ ఎటువంటి దాపరికం లేకుండా తల్లిదండ్రులకు తెలియచేయటం, దర్యాప్తు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కేసు దర్యాప్తును స్థానిక ఎస్సైకి కాకుండా కందుకూరు సబ్ డివిజన్ సీఐ స్థాయి అధికారికి అప్పగించడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, పనిచేస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాల పరిసర ప్రాంతాల్లోని వ్యక్తులు తదితరులను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేయడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కోర్టుకు హాజరై, కేసు



దర్యాప్తులో ఇప్పటివరకు చేపట్టిన విచారణ, దర్యాప్తు చర్యలు, జరిగిన పరిణామాలకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టుకు తెలియజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.హైకోర్ట్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు నిమిత్తం నెల్లూరు అడిషనల్ ఎస్పీని ప్రత్యేకంగా నియమించడం జరిగిందని, దర్యాప్తులో భాగంగా సెల్‌ఫోన్లు, సీసీ కెమెరాల ఫుటేజీ తదితరాలను స్వాధీనం చేసుకుని పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే సంఘటన జరిగిన ప్రదేశంలో ఎఫ్ఎస్ఎల్ సిబ్బందితో శాస్త్రీయ ఆధారాలను సేకరించడం జరిగిందని తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో తౌషిక్ తల్లి ధర్నా చేయడంతో పాటు, పలుమార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిన సందర్భాల్లో పోలీసులు, అధికారులు ఆమెకు మనోధైర్యం కల్పించి, కౌన్సెలింగ్ అందించడం జరిగిందన్నారు. అయితే, ఆమె తరచూ పాఠశాలకు వెళ్లి మాట్లాడటం వల్ల అక్కడ చదువుతున్న విద్యార్థుల్లో అసౌకర్యం, ఆందోళన కలిగే పరిస్థితి ఏర్పడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. పలుమార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిన సందర్భాల్లో పోలీసులు వెంటనే ఆమెను రక్షించి, మానసికంగా ధైర్యం కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. బాబు తల్లిదండ్రులు తీవ్ర మానసిక సంఘర్షణలో ఉంటారని, వారు అనుభవిస్తున్న బాధను మాటల్లో చెప్పలేమని అన్నారు. సంఘటన జరిగిన సమయంలో ఎటువంటి ఫిర్యాదు చేయకుండా పాఠశాలలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం జరిగిందని, ఆ సమయంలో పరిస్థితిని అర్థం చేసుకుని పోలీసులు సంయమనంతో వ్యవహరించారని వివరించారు. తౌషిక్ ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో సుమారు 70 మంది విద్యార్థులను విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను కూడా విచారించి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. కనిగిరిలో భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన సందర్భంలో పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను రక్షించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఆమె మానసిక ఆందోళన చెందుతున్న సమయంలో ఆమెకు అండగా నిలిచి, మానసికంగా ధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా వార్తలు ప్రచారం చేయించడం, ఏదో ఒక సంఘటన జరిగినట్లు చూపించే ప్రయత్నం చేయడం వల్ల భవిష్యత్తులో అనుకోని పరిణామాలు ఎదురై అవకాశం ఉందని జాగ్రత వ్యవహరించాలన్నారు. బయట ఈ సంఘటనపై ప్రజా సంఘాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేస్తున్న విషయాలపై స్పందిస్తూ, పూర్తి వివరాలు, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం, వార్తలను ప్రచురించడం సరైన పద్ధతి కాదన్నారు.ఇదే కేసుకు సంబంధించి హైకోర్టులో విచారణ జరుగుతోందని తెలిపారు. స్కూల్ సంబందించిన వివరాలు హైకోర్టులో ఉందని, పూర్తి సమాచారం విద్యాశాఖ దగ్గర ఉంటుందని తెలిపారు.ఈ కేసులో ప్రతి అంశాన్ని పోలీసు అధికారులు నిపుణులతో పరిశీలన చేయించి, లోతుగా విశ్లేషించి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఇది అత్యంత సున్నితమైన సమస్య అని, ఆత్మహత్యకు ప్రయత్నించిన తౌషిక్ తల్లి ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో మృతి చెందడం అత్యంత బాధాకరమైన సంఘటన అని జిల్లా ఎస్పీ అన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి



**కుక్కునూరు సెప్టెంబర్13 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండలంలో వినాయక చవితి ఉత్సవాలు 14.09.2026 నుండి 24.09.2026 వరకు జరగనున్న నేపథ్యంలో కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, ఉత్సవాలను ప్రశాంతంగా మరియు సురక్షితంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా కుక్కునూరు జ×ా. బాల సురేష్ బాబు గారు మరియు ా× కె. రాజా రెడ్డి మాట్లాడుతూ, గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా నిర్వాహకులు స్తుఖఅవంష్ట్రబ్యిుజ.అవ్ ద్వారా దరఖాస్తు చేసుకుని, పోలీస్ మరియు సంబంధిత శాఖల అనుమతులు/చీూజ తప్పనిసరిగా పొందాలని సూచించారు.ముఖ్య సూచనలు ప్రజలను బలవంతంగా చందాలు ఇవ్వాలని ఒత్తిడి చేయరాదు. రోడ్లపై నిలబడి బైకులు, కార్లు, ఇతర వాహనాలను ఆపి చందాలు వసూలు చేయరాదు. రోడ్లపై వాహనాలను ఆపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు, ఉత్సవ కమిటీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలిగించరాదు. అత్యవసర వాహనాలకు మార్గం అందుబాటులో ఉండేలా చూడాలి. మండపాల వద్ద విద్యుత్, అగ్ని ప్రమాదాల నివారణకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. లౌడ్‌స్పీకర్లు అనుమతించిన పరిమితుల్లో మాత్రమే వినియోగించాలి. రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్య నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఇతర మతాలు, కులాలు లేదా వ్యక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాటలు, నినాదాలు, ప్రసంగాలు, బ్యానర్లు లేదా సోషల్ మీడియా పోస్టులు చేయరాదు. శోభాయాత్రలు నిర్వహించే సమయంలో పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి, అనుమతించిన మార్గం మరియు సమయాన్ని మాత్రమే పాటించాలి. నిమజ్జనం సమయంలో పోలీస్ మరియు సంబంధిత శాఖలు సూచించిన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను మాత్రమే ఉపయోగించాలి. పిల్లలు మరియు మద్యం సేవించిన వ్యక్తులు నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఐజీ లకు అనుమతి లేదు. మండపాల వద్ద బాధ్యతగల వాలంటీర్లను ఏర్పాటు చేసి రద్దీ, మహిళలు మరియు పిల్లల భద్రతను పర్యవేక్షించాలి. అశ్లీల నృత్యాలు మరియు హిజ్రాలతో నృత్యాలు వేయించరాదు. వేయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును.కమిటీ నిర్వాహకులు మండపం దగ్గర 24/7 ఎవరో ఒకరు ఉండాలి. ఎస్ఐ కె. రాజా రెడ్డి మాట్లాడుతూ, "గణేష్ ఉత్సవాలు భక్తి, ఐక్యత మరియు సోదరభావానికి ప్రతీకగా జరగాలి. పోలీస్ శాఖ ఉత్సవ కమిటీలకు అన్ని విధాలా సహకరిస్తుంది. అదే సమయంలో నిర్వాహకులు పోలీస్ మరియు ఇతర శాఖల సూచనలు, అనుమతులు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదు" అని తెలిపారు.ప్రజలు మరియు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని కుక్కునూరు పోలీసులు కోరారు.

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

-మొదటిపేజీ తరువాయి

రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.
ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు.
"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు"

## రేవంతన్న మాస్ లీడర్

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్?రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

### అల్లర్లు చేద్దామంటే వద్దన్నాను

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్? చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు.

### మళ్లీ మంత్రినవుతా

పదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్? ఈస్ట్? నుంచి తనకే టికెట్? వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు. 'రేవంతన్న లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, నాకు మంత్రి పదవి వచ్చింది. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించాను. పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదు, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారనే బాధ